




www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | బుధవారం | 10-05-2023 | సంపుటి : 04 | సంచిక : 223 | పేజీలు : 4 | వెల : రూ 3-00


# ప్రజలకు సేవ చేసేందుకే సేవకుడిగా ఇక్కడికి వచ్చాను: సీఎం జగన్



అమరావతి,మే9 ,సంతృప్త స్థాయిలో వినతుల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు నిర్ణీత గడువులోగా నాణ్యమైన ప్రభుత్వ సేవలందించే ఉద్దేశంతో 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం శ్రీకారం చుట్టారు. క్యాంపు కార్యాలయం నుంచి ఈ కార్యక్రమాన్ని సీఎం లాంఛనంగా ప్రారంభించారు. 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం కోసం ప్రత్యేకంగా 1902 టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేశారు. అర్హత ఉన్నా.. రాని పరిస్థితులు ఉన్నా,న్యాయం మీ వైపున ఉన్నా.. జరగని పరిస్థితులు ఉన్నా.,ఇంతకుముందు ప్రయత్నం చేసినా.. మీ ప్రయత్నం సత్ఫలితం ఇవ్వని పరిస్థితుల్లో.ప్రభుత్వ సేవలకు సంబంధించి ఇలాంటి వ్యక్తిగత సమస్యలకు మరింత మెరుగైన పరిష్కారం చూపేలా తపన, తాపత్రయంతో పుట్టకొచ్చిన మరొక మెరుగైన ఆలోచన నేరుగా మీ జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాన్ని తీసుకు వచ్చాంజగనన్నకు చెబుదాం కార్యక్రమం మిగతా కార్యక్రమాలకంటే భిన్నమైనది.ప్రతి సమస్యలకూ పరిష్కారం చూపాలని నాలుగు సంవత్సరాలుగా మన పరిపాలన సాగింది.3648 కి.మీ సాగిన నా పాదయాత్రలో ప్రతి గ్రామంలో, ప్రతి జిల్లాల్లో. నాకు కనిపించిన సమస్యలకు పరిష్కారం వెతికే క్రమంలో అడుగులు వేస్తూ ఈ నాలుగేళ్లుగా ముందుకు సాగాం.చాలావరకు సమస్యలు అన్నీ కూడా మానవ తప్పిదాలే.ప్రభుత్వం పలకాల్సిన పరిస్థితుల్లో పలికితే, ప్రభుత్వం న్యాయంగా, ధర్మంగా ఉంటే. ఎలాంటి సమస్యలకైనా పరిష్కారం అవుతాయని పాదయాత్రలో కనిపించింది.ఈ పద్ధతిలో ప్రభుత్వం లేకపోతే 90 నుంచి 95శాతం సమస్యలు వస్తాయి.పింఛన్లు రాలేదని పాదయాత్రలో నా దగ్గరకు వచ్చేవారు. జన్మభూమి కమిటీలు చెప్తేకాని.. ఇవ్వని పరిస్థితి ఆనాటిది.మీరు ఏ పార్టీకి సంబంధించన వారని వాళ్లు అడిగేవారు.అంతేకాక ప్రతి పనికీ కూడా నాకెంత ఇస్తావు అని అడిగే గుణం.పెన్షన్ల దగ్గర నుంచి చూస్తే.. ఇళ్లకేటాయింపులు వరకూ ఇదే పరిస్థితి.ఏ ప్రభుత్వ పథకం తీసుకున్నా.. ప్రతి అడుగులోనూ వివక్ష, లంచాలు కనిపించేవి .మేం ఇవ్వగలిగింది ఇంతే.. ఊర్లో ఇంతమందికే ఇస్తామని చెప్పేవారు.ఎవరైనా సరే తప్పుకుంటేనే, చనిపోతేనే మిగతావాళ్లకి వచ్చే పరిస్థితి.నా సుదీర్ఘ పాదయాత్రలో ఇవన్నీ చూశాం.అర్హత ఉన్నవాళ్లు ఎంతమంది ఉంటే.. అంతమందికి ఇవ్వడం, తన పార్టీ, వేరే పార్టీని చూడకుండా ఇవ్వడం, వివక్ష లేకుండా ఇవ్వడం, లంచాలు లేకుండా ఇవ్వడం, సంతృప్తి స్థాయిలో ఇవ్వడం, గ్రామస్థాయిలో ఇవ్వగలిగితే.. అన్ని పరిష్కారాలూ దొరుకుతాయని పరిపాల నలో మార్పులు తీసుకు వచ్చాం.గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చాం.వ్యవస్థల్లోకి లంచాలు, వివక్షలేని గొప్ప మార్పులను తీసుకు వచ్చాం.రైతు భరోసాకేంద్రాలు, విలేజ్ క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్, ఆస్పత్రుల్లలో వైద్యసేవలు, పిల్లలు చదువుతున్న స్కూళ్లు, ఇతరత్రామనం ఎదుర్కొంటున్న సమస్యలు కానివ్వండి ప్రజలకు మరింత చేరువగా పరిపాలనను తీసుకువచ్చేలా ఈ నాలుగేళ్లలో అడుగులు పడ్డాయి.దేశంలో కూడా ఎక్కడా జరగని విధంగా, రాష్ట్రంలో ఎప్పుడూ చూడని విధంగా మార్పులు తీసుకువచ్చాం. ఇందులో భాగంగా ఇప్పటికే స్పందన అనే కార్యక్రమాన్ని తీసుకు వచ్చాం.గ్రామ సచివాలయా లనుంచి కలెక్టర్ల వరకూ ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అయ్యారు.దీనికోసం ఒక యంత్రాంగాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చాం.ప్రజలకు హక్కుగా అందాల్సిన సేవలను బాధ్యతగా అందించేలా, ఎలాంటి జాప్యంలేకుండా చూడగలిగాం.న్యాయం, ధర్మం ఉండి వారికి రావాల్సింది వారికి రాకపోతే ఎలాంటి బాధ అనుభవిస్తారో తెలిసిన ప్రభుత్వంగా అడుగులు ముందుకు వేశాం.సమస్యలకు పరిష్కారాలు చూపించేలా స్పందన ద్వారా అడుగులు వేశాం.ఇవాళ దానికి మరింత మెరుగ్గా చేయాలనే ఉద్దేశంతో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం.మారుమూల గ్రామాల నుంచి జిల్లా స్థాయి వరకూ అన్ని స్థాయిల్లో అందర్నీ భాగస్వాములను చేస్తున్నాం.జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం ద్వారా కొన్ని మెరుగులు తీసుకువచ్చాం.సమస్యకు పరిష్కారం చూపించేటప్పుడు అర్జీదారుకి సంతోషాన్ని కలిగించేలా, ఆ మనిషి ముఖంలో చిరునవ్వులు చిందించాలన్న తపన, తాపత్రయంతో ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దాం.నాణ్యతతో సమస్యల పరిష్కారానికి వేదిక ఇది.ప్రభుత్వ సేవలకు సంబంధించి వ్యక్తిగత సమస్యలకు మెరుగైన పరిష్కాం చూపించడానికి వేదిక ఇది.మీకు ఏదైనా సమస్య ఉన్నప్పుడు అందుబాటులో ఉన్న వ్యవస్థలద్వారా గట్టిగా ప్రయత్నం చేయడం.ఇలా చేసిన తర్వాత కూడా మనవైపు న్యాయం ఉండి న్యాయం జరగని పరిస్థితి ఉన్నా, అర్హత ఉన్నా కూడా రాని పరిస్థితులు ఉన్నా, ప్రయత్నం చేసినా కూడా ?సత్ఫలితం రాని పరిస్థితులు ఉన్నా.. అప్పుడు జగనన్నకు చెబుదాం అనే ఈ కార్యక్రమం ఉపయోగపడేలా నేరుగా జగనన్నకే చెబుదాం అన్నది ఈ కార్యక్రమం సారాంశం.అర్హత ఉన్న ప్రభుత్వ సేవలు అందకపోయినా, పథకాలు అందకపోయినా, ఆరోగ్యశ్రీ, పెన్షన్ కానుక, భూమి రికార్డులు ఇలా ఎలాంటి సేవ అయినా.. మన ప్రయత్నంచేసినప్పటికీ కూడా మనకు ఫలితాలు రాని పక్షంలో నేరుగా మీ జగన్‌కు, మీ అన్నకే, మీ తమ్ముడికే, మీ ఇంట్లో మీ బిడ్డకే ఫోన్ కొట్టండి.1902కు ఫోన్ కొడితే. నేరుగా సీఎంఓకే ఫోన్ వస్తుంది.పరిష్కారం ఈ స్థాయిలో చూపించే గొప్ప ఆలోచనకు అడుగులు వేస్తున్నాం.మీరు ప్రయత్నంచేసినా పరిష్కారం కాని సమస్యలు నేరుగా నా దృష్టికే వస్తాయి.కాల్‌చేశాక మీకు ఒక వైయస్సార్ రిఫరెన్స్ ఐడీ నంబర్ వస్తుంది.మీ ఫిర్యాదుకు అంత గౌరవం ఇస్తూ వైయస్సార్ పేరు పెట్టాం.మీ సమస్యను నా సమస్యగా భావించి.. దాన్ని ట్రాక్ చేస్తాం.నేరుగా సీఎంఓనే దీన్ని ట్రాక్ చేస్తుంది.ప్రతి అడుగులోకూడా ఎస్ఎంఎస్ ద్వారా, ఐవీఆర్ఎస్ద్వారా మీ ఫిర్యాదు పరిష్కారంపై ఎప్పటికప్పుడు మెసేజ్‌లు, సందేశాలు వస్తాయి. లేదా నేరుగా కూడా చూడవచ్చు. మండలాలు, జిల్లాలు, రాష్ట్ర సచివాలయాల్లో, సీఎంఓలో ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లు పెట్టాం.సీఎంఓ, సీఎస్, డీజేపీ.. ముగ్గురుకూడా సమీక్షలు చేసి.. ఈ కార్యక్రమాన్ని ముందుకు బలంగా నడుపుతారు:.ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లలో ప్రతి చోటా కూడా మీ సమస్య పరిష్కారాన్ని మానిటరింగ్ చేస్తారు. సొల్యూషన్ ఇచ్చేలా అడుగులు ముందుకు వేస్తారు.సమస్య పరిష్కారం అయ్యాక. మీకు ఫోన్‌చేసి.. మీ ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారు.జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఇవన్నీకూడా జరుగుతాయి:వీటన్నింటి ద్వారా ప్రజలకు ఇంకా మంచి జరగాలని మనసారా కోరుకుంటున్నాను:ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న నా దగ్గరనుంచి మొదలుపెడితే. అంతా ప్రజలకు సేవలకు అందించడానికే ఉన్నాం.కేవలం అధికారాన్ని చెలాయించడానికి కాదు.సచివాలయంలోని అధికారి నుంచి వాలంటీర్ వరకూ కూడా ప్రజలకు సేవకులవేం.ప్రజల ముఖంలో చిరునవ్వులకోసమే.ఈ ప్రభుత్వం మీ అందరి ప్రభుత్వం.ప్రభుత్వ ప్రతిష్టను ఇంకా పెంచేలా, సమర్థతను మరింత పెంచడానికి ఇది ఉపయోగపడుతుంది.




# 'జగనన్నకు చెబుదాం-1902'ను ప్రతి గడపకు తీసుకెళ్ళేలా చర్యలు: కలెక్టర్లు



అమరావతి: 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన క్యాంప్ కార్యాలయం నుంచి మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా 1902 టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లు, ఎస్పీలు మాట్లాడారు. ఏమన్నారో వారి మాటల్లోనే..గడిచిన ఆరు నెలలుగా మీరు ఇస్తున్న సూచనల మేరకు మా జిల్లాలో జిల్లా స్థాయిలో ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటుచేశాం, కలెక్టర్, జేసీల నేతృత్వంలో ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ పనిచేస్తుంది, ఇందులో ఒక స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కన్వీనర్‌గా ఉన్నారు, అన్ని ప్రభుత్వ విభాగాలలో వస్తున్న వినతులు, ఫిర్యాదులు పరిశీలించడం, మండల స్థాయిలో కూడా పరిశీలించేలా చర్యలు తీసుకున్నాం, ప్రతి గ్రీవియెన్స్‌ను పరిశీలించడం, మానిటరింగ్ చేయడం జరుగుతుంది.మా జిల్లాలో వస్తున్న గ్రీవియెన్స్‌ను పరిష్కరించడం, రీ ఓపెన్ అయిన వాటిని పరిష్కరించడం చేస్తున్నాం. మీ సూచనల ప్రకారం గ్రామ సచివాలయం నుంచి జిల్లా కేంద్రం వరకు అందరూ పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మీ పేరు ఉండడం వల్ల నాణ్యతతో కూడిన పరిష్కారం వచ్చేలా చర్యలు తీసుకున్నాం, ప్రతి సచివాలయంలో ఈ కార్యక్రమాన్ని వీక్షిస్తున్నారు, మీ సూచనలు సలహాలు పాటించి ఈ కార్యక్రమాన్ని మరింతగా ముందుకు తీసుకెళతాం. మా జిల్లా యంత్రాంగం అంతా సర్వసన్నద్ధంగా ఉంది.సార్, ఈ కార్యక్రమాన్ని జిల్లా అధికార యంత్రాంగం అంతా వీక్షిస్తుంది. మేం మా దగ్గరకు వచ్చే గ్రీవియెన్స్ పరిష్కారానికి పూర్తి మెకానిజాన్ని సిద్దం చేసుకున్నాం, 24 గంటలు పనిచేసేలా కాల్ సెంటర్ ఏర్పాటుచేశాం, స్పెషల్ ఆఫీసర్ కూడా పరిశీలిస్తున్నారు, ఫిర్యాదు చేసిన వ్యక్తి సమస్య పరిష్కారం అవగానే చిరునవ్వుతో వెనుదిరగాలి అనే విధంగా ముందుకెళుతున్నాం, గడిచిన కొద్ది వారాలుగా మేం ఈ కార్యక్రమానికి పూర్తి సన్నద్ధమై ఉన్నాం.జిల్లా స్థాయి నుంచే కాదు మండల స్థాయి నుంచి కూడా అధికారులు సిద్దంగా ఉన్నారు, ఎలాంటి జాప్యం లేకుండా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నాం, ఇప్పటికే జిల్లా అధికారులకు తగిన విధంగా శిక్షణ కూడా ఇచ్చాం

# మీ కలలను సాకారం చేస్తా

### కన్నడ ప్రజలకు ప్రధాని మోడీ విజ్ఞప్తి
### వీడియో సందేశం విడుదల

న్యూఢిల్లీ,మే9 : కన్నడ ప్రజల కలలను తన సొంత కలలుగా భావించి, వారి కలలను సాకారం చేస్తానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. ఈనెల 10న కర్ణాటక ఎన్నికల్లో గెలుపు కోసం హోరాహోరాగా పార్టీలు సాగించిన ప్రచారం ముగిసిన నేపథ్యంలో కన్నడ ప్రజలను ఉద్దేశించి ప్రధాని ఒక వీడియో సందేశాన్ని ఇచ్చారు. బీజేపీ అధికారిక ట్విట్టర్ ఖాతాలో ఈ వీడియో పోస్టయింది. మీ కలలే నా కలలు. మీ తీర్మానమే నా తీర్మానం అని మోదీ ఆ వీడియోలో స్పష్టం చేశారు. మీ కలలు సాకారం చేస్తా.. అంటూ కన్నడ ప్రజలకు మోదీ బహిరంగ విజ్ఞప్తి చేశారు. కర్ణాటకను రాష్ట్రం నెంబర్ వన్‌గా నిలపాలంటే ఈనెల 10న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బాధ్యత కలిగిన పౌరులుగా ఓటు వేయాలని మోదీ పిలుపునిచ్చారు. దేశ ఆర్థికవ్యవస్థలో కర్ణాటక ప్రాధాన్యతను వివరిస్తూ, భారతదేశం ఇండియాలోనే అది పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఐదవ స్థానంలో ఉందని, త్వరలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ స్థాయికి తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. కర్ణాటక ఆర్థిక వ్యవస్థ శీఘ్రగతిని వృద్ధి చెందినప్పుడు మాత్రమే ఇది



సాధ్యమవుతుందని చెప్పారు. కర్ణాటకలోని మూడున్నరేళ్ల డబుల్ ఇంజన్ ప్రభుత్వ పనితీరు ప్రశంసనీయమని అన్నారు. కోవిడ్ సమయంలోనూ కర్ణాటక బీజేపీ నాయకత్వంలో ఏడాదిలో 90 వేల కోట్ల పెట్టుబడులను చూశామని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో కర్ణాటకలో విదేశీ పెట్టుబడులు ఏడాదికి 30 వేల కోట్ల మేరకు మాత్రమే వచ్చేవని అన్నారు. కర్ణాటక యువత పట్ల బీజేపీకి ఉన్న చిత్తశుద్ధికి ఇది ఒక నిదర్శనమని అన్నారు. కర్ణాటక రాష్ట్రాభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని మోదీ పునరుద్ఘాటించారు. సిటీల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపంచడం, అడ్వాన్స్డ్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టం, గ్రామాలు, సిటీల్లో జీవనప్రమాణాలు మెరుగుపరచడం, మహిళలు, యువకులకు కొత్త అవకాశాల కల్పనకు బీజేపీ ప్రభుత్వం అత్యంత విధేయతతో పనిచేస్తుందని హామీ ఇచ్చారు. పెట్టుబడులు, పరిశ్రమలు, ఇన్నొవేషన్‌లో కర్ణాటకను నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్దిదిద్దాలని తాము కోరుకుంటున్నట్టు ప్రధాని చెప్పారు. విద్య, ఉపాధి, ఔత్సా హిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిం చడంలో కర్ణాటకను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని, వ్యవసాయరంగం లోనూ రాష్టాన్ని మొదటి స్థానంలో నిలిపరేలా బీజేపీ ప్రయత్నాలు చేస్తుందని, కర్ణాటక సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తుందని చెప్పారు. కకర్ణాటకలో ప్రధానంగా బీజేపీ, కాంగ్రెస్, జనతాదళ్- సెక్యులర్ మధ్య పోటీ ఉంది. 224 మంది సభ్యుల కర్ణాటక అసెంబ్లీకి ఈనెల 10న పోలింగ్ జరుగనుండగా, 13న ఎన్నికల కౌంటింగ్ జరుగుతుంది. 113 స్థానాలు గెలిచిన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది.


# అమరావతి ఏమైనా బ్రహ్మ పదార్థమా?

### రైతుల తీరుపై మండిపడ్డ మంత్రి బొత్స

విజయనగరం,మే9: మంత్రి బొత్స సత్యనారాయణ అమరావతి రైతులపై మండిపడ్డారు. మంగళవారం ఆయన విజయనగరంలో మీడియాతో మాట్లాడుతూ అమరావతి రాజధాని అంటే అదేమైనా బ్రహ్మపదార్థమా అని ప్రశ్నించారు. అమరావతిలో ఉన్న 30 వేల ఎకరాల భూములు భవనాల కోసమేనా?.. అమరావతిలో పేదవారికి ఇంటి స్థలాలు కేటాయించటం తప్పా? అని అన్నారు. అమరావతి భూములు ప్రైవేటు వ్యక్తులవి కావని, ఆ భూములు ప్రభుత్వానివని పేర్కొన్నారు. ప్రభుత్వం చట్టాలను తమ చేతుల్లోకి తీసుకోవటం లేదని, కోర్టు తీర్పుకు అనుగుణంగానే అమరావతి భూముల్లో హద్దు రాళ్లు వేస్తు, పేదలకు పంపిణీ చేస్తున్నామని, అమరావతి అంటే ప్రైవేటు వెంచరు కాదని మంత్రి బొత్స సత్యానారాయణ వ్యాఖ్యానించారు. అక్కడా పేదలకు భూములు ఇవ్వాల్సి ఉందన్నారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు అడ్డుతగగడం సరికాదన్నారు.

# రైతులు అల్లాడుతుంటే పట్టించుకోరా

### అభినవ నీరో మన సిఎం జగన్
### మండిపడ్డ టిడిపి నేత కన్నా



అమరావతి,మే9 : అకాల వర్షం వలన రైతులు రోడ్డున పడుతుంటే.. నీరో చక్రవర్తి ఫిడేలు వాయించినట్లు మన నీరో తాడేపల్లి పాలస్‌లో కూర్చుని చోద్యం చూస్తున్నాడని టీడీపీ నాయకులు కన్నా లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు. నష్ట పోయిన రైతులకు ధైర్యం చెప్పాల్సిన్న ప్రభుత్వం అది మరచి.. ప్రతిపక్షంపై విమర్శలు చేస్తోందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు గోదావరి జిల్లాల్లో పర్యటిస్తే అనేక విషయాలు వెలుగు చూశాయన్నారు. రైతును భక్షించే కేంద్రాలుగా ఆర్‌బీకేలు ఉన్నాయన్నారు. తడిసిన ధాన్యాన్ని తీసుకెళ్తే లారికి 10 వేలు అదనంగా వసూలు చేస్తున్నారన్నారు. మామిడి, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. నాలుగేళ్లలో పంట కాపాడుకునేందుకు ఒక పరదా పట్టా అయినా ఇప్పించారా? అని కన్నా లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. సీఎం చేతకానితనం వలన రైతులకు నష్టం వాటిల్లింది. గిట్టుబాటు ధరలు, స్థిరీకరణ అని చెప్పిన గొప్ప మాటలు ఏమయ్యాయి? ఎన్నికల మేనిఫెస్టోను చూసుకోండి. రైతు బంధు పథకం ఉండేది. అది కూడా తీసేశారు. నూటికి నూరు శాతం రైతు నష్టపోవడానికి కారణం సీఎం జగనే. 9 వ తారీఖు నుంచి రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేపడతాం. రంగుమారిన, తేమ వంటి సాకులు చెప్ప కుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి. పంటలను బట్టి ఎకరాకు 25 వేలు ఇవ్వాలి.

# మిల్లర్ల దోపిడీని అరికట్టాలి: ఎమ్మెల్యే

ఏలూరు,మే9 : గోదావరి రైతులకు న్యాయం జరగకపోతే ఉరే గతి అని టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతుల దగ్గర దౌర్జన్యంగా వసూలు చేస్తున్న డబ్బు.

. తిరిగి ఇప్పిస్తే పోలీసు అధికారుల బూట్లు పాలిష్ చేస్తానని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ కు ఆత్మాభిమానం ఉంటే సెలవు పెట్టి వెళ్లిపోవాలన్నారు. రైతును ఎర్రిపప్ప అన్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు క్షమాపణలు చెప్పాలన్నారు. దోపిడీ చేస్తున్న రైస్ మిల్లులను ఎందుకు సీజ్ చేయడం లేదని నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు.

# సంపాదకీయం

బుధవారం 10-05-2023

## గ్రోత్ ఇంజన్లుగా ఐదు రాష్ట్రాలు

ఐదు దక్షిణ భారత రాష్ట్రాల మధ్య గట్టి పోటీ ఉంది. తెలంగాణ.. కర్నాటక చాలా ఆర్థిక పరామితులలో అగ్రగామిగా ఉండగా, ఈ లెక్కలను బట్టి ఇతర రాష్ట్రాలు కూడా ఏమీ వెనుకబడి లేవు. ఈ రాష్ట్రాలన్నీ దేశ ఆర్థిక ప్రగతికి గ్రోత్ ఇంజన్లుగా ఉన్నాయనడంలో సందేహం లేదుకర్ణాటక, తమిళనాడు, ఆంధ్రా, కేరళ, తెలంగాణ, ఈ ఐదు దక్షిణ భారత రాష్ట్రాలు దేశ ఆర్థిక వృద్ధికి ప్రధాన దోహదపడుతున్నాయి. భారతదేశ జిడిపిలో ఈ ఐదు రాష్ట్రాల వాటా 30 శాతానికి పైగా ఉంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఖీఃఎ) నుంచి అందుబాటులో ఉన్న డేటా.. ఈ రాష్ట్రాల ఆర్థిక సర్వేలు ఈజ23లో ఆయా రాష్ట్రాలలో ప్రస్తుత ధరల ఆధారంగా ఈ లెక్కలు వేశారు. తమిళనాడు రూ. 24.8 లక్షల కోట్ల ఊఆఖతో దక్షిణ భారతదేశంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, ఆ తర్వాత కర్ణాటక రూ. 22.4 లక్షల కోట్లు, తెలంగాణ రూ. 13.3 లక్షల కోట్లు, ఆంధ్రప్రదేశ్ రూ. 13.2 లక్షల కోట్లు, రూ. 10 లక్షల కోట్ల జీఎస్‌డిపితో కేరళ దక్షిణ భారతదేశంలోని ఇతర ఐదు ప్రధాన ఆర్థిక వ్యవస్థలుగా నిలిచాయి.తలసరి ఆదాయం, రాష్ట్ర రుణం, పన్ను రాబడి, వడ్డీ చెల్లింపు నిష్పత్తి, ద్రవ్య లోటు డేటాలను మదింపు చేసి ఈ విషయాన్ని బిజినెస్ టు డే తన రిపోర్ట్ లో వెల్లడించింది. ఆర్థిక వ్యవస్థ పరిమాణం కాకుండా, దక్షిణాదిలో బలమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఏది అని దీని ద్వారా విశ్లేషించారు. ఈ విశ్లేషణలో ఆయా రాష్ట్రాల ఆర్థిక లెక్కలు ఎలా ఉన్నాయో చూద్దాం.ఎఫ్‌వై22లో తెలంగాణ అత్యధిక తలసరి ఆదాయం రూ.2,75,443గా నమోదైంది. 2,65,623తో కర్ణాటక రెండో స్థానంలో ఉంది. దాని తర్వాత తమిళనాడు రూ. 2,41,131, కేరళ రూ. 2,30,601, మరియు చివరిగా రూ. 2,07,771తో ఆంధ్రప్రదేశ్, ఐదు ప్రధాన దక్షిణ భారత రాష్ట్రాల్లో తలసరి ఆదాయం తక్కువగా ఉంది. అయితే, ఈ రాష్ట్రాలన్నీ జాతీయ సగటు రూ.1,50,007 కంటే ఎక్కువ తలసరి ఆదాయాన్ని కలిగి ఉన్నాయి.జీఎస్‌డీపీ నిష్పత్తికి రుణం అనేది ఆర్థిక వ్యవస్థ ఆర్థిక ఆరోగ్యాన్ని విశ్లేషించడానికి ఒక ప్రధాన సూచిక, ఇక్కడ తక్కువ రుణ-జీడీపీ నిష్పత్తి ఆ రాష్ట్రం యొక్క బలమైన ఆర్థిక స్థితిని సూచిస్తుంది. ఐదు ప్రధాన దక్షిణ భారత రాష్ట్రాలలో, తెలంగాణ, జీఎస్‌డీపీ నిష్పత్తికి 25.3 శాతం అత్యల్ప రుణాన్ని కలిగి ఉంది, కర్ణాటక (27.5 శాతం), తమిళనాడు (27.7 శాతం), ఆంధ్రప్రదేశ్ (32.8 శాతం), మరియు కేరళ (32.8 శాతం) 37.2 శాతం) ఈ జాబితాలో దిగువన ఉంది.రాష్ట్ర పన్ను ఆదాయాల బడ్జెట్ అంచనాలు అత్యధికంగా రూ. 1,26,644 కోట్ల పన్ను ఆదాయాలతో తమిళనాడు అగ్రస్థానంలో ఉండగా, కర్ణాటక (రూ. 1,11,494 కోట్లు) తర్వాతి స్థానంలో ఉంది. తెలంగాణ (రూ. 92,910 కోట్లు), ఆంధ్రప్రదేశ్ (రూ. 85,265 కోట్లు), కేరళ (రూ. 71,833 కోట్లు). అధిక పన్ను ఆదాయాలు రాష్ట్రం మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం మరియు విద్యను మెరుగుపరచడానికి ఎక్కువ ఖర్చు చేయగలదని సూచిస్తున్నాయి.: రాష్ట్ర వ్యయాలకు ఆర్థిక సహాయం చేయడానికి ప్రభుత్వం తక్కువ రుణం తీసుకోవలసి ఉన్నందున, తక్కువ ఆర్థిక లోటు నిష్పత్తి రాష్ట్ర ఆర్థిక బలాన్ని సూచిస్తుంది. ఆర్థిక క్రమశిక్షణలో కర్ణాటక ప్రథమ స్థానంలో ఉంది. ఇది అత్యల్ప ఆర్థిక లోటు (2.8 శాతం), మరియు దాని తర్వాత ఆంధ్రప్రదేశ్ (3.2 శాతం), తమిళనాడు (3.8 శాతం), తెలంగాణ (3.9 శాతం) ఉన్నాయి. 4.2 శాతం ఆర్థిక లోటుతో కేరళ చివరి స్థానంలో ఉంది.ఆదాయ రసీదుల నిష్పత్తికి వడ్డీ చెల్లింపులు: ఈ సూచిక రుణ సేవల కోసం ఎంత డబ్బు అవసరమో చూపిస్తుంది ఎందుకంటే వడ్డీ చెల్లింపులు ఎక్కువగా ఉంటే, అభివృద్ధి పనులపై ఖర్చు చేయడానికి రాష్ట్రానికి తక్కువ డబ్బు ఉంటుంది. దక్షిణ భారత రాష్ట్రాల్లో తెలంగాణ (11.3 శాతం) వడ్డీ చెల్లింపుల నిష్పత్తిని కలిగి ఉంది, కర్ణాటక (14.3 శాతం), ఆంధ్రప్రదేశ్ (14.3 శాతం), కేరళ (18.8 శాతం) మరియు ఐదవ స్థానంలో తమిళనాడు ఉన్నాయి. రాష్ట్ర ఆదాయంలో 21 శాతం వడ్డీ చెల్లింపులకే వెళ్తుంది.

# ప్రకాశం...పై జగన్ ఫోకస్...

ఒంగోలు, మే 9, ప్రకాశం జిల్లా రాజకీయాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ చాలా సీరియస్‌గా పరిశీలన చేస్తోంది. ఇప్పటికే నెల్లూరు ఎపిసోడ్ వైసీపీలో కలకలం రేపింది. నెల్లూరులా ప్రకాశం జిల్లా మారకుండా సీఎం జగన్ ప్రత్యేకంగా ఆరా తీస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవలి రాజకీయ పరిణామాల దృష్ట్యా ఎమ్మెల్యేలు, సీనియర్ నేతల మధ్య విభేధాల పై సీఎం జగన్ ప్రత్యేక దృష్టి సారించారు. బాలినేని ఎపిసోడ్ లో చోటు చేసుకున్న పరిణామాలు పై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, పార్టీ వర్గాల నుండి ప్రత్యేకంగా సమాచారాన్ని తెప్పించుకుంటున్నారు. ఇంటలిజెన్స్ తో పాటు ఇతర నివేదికలను కూడా ముఖ్యమంత్రి తెప్పించుకుంటున్నారని చెబుతున్నారు. అత్యంత విశ్వసనీయ సమాచారం అవసరం కావడంతో సాక్షి మీడియాతో పాటు ఐ ప్యాక్ టీం, ఇతర మార్గాలు, సన్నిహితల నుండి కూడా పార్టీ వ్యవహారాలపై సీఎం సమాచారం తెలుసుకుంటున్నారు. పరిస్థితిని చక్కదిద్దాలని అనుకుంటున్నారు. ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో నెల్లూరు ఎపిసోడ్ ఒ కుదుపు కుదిపింది. రాజకీయాల్లో సంచలనంగా మారింది. పార్టీపై జగన్ పట్టు జారిపోయిందన్న విశ్లేషణలు నెల్లూరులో పార్టీ ఎమ్మెల్యేల ధిక్కరణ ద్వారా వచ్చాయి. ముఖ్యంగా కోటంరెడ్డి తిరుగుబాటు విషయంలో అసలేం జరిగిందో అర్థం కాని పరిస్థితి వైసీపీలో ఉంది. చనిపోతే తన శవం పై కూడా జగనే జెండా కప్పాలంటూ కోటం రెడ్డి చెప్పేవారు. అలాంటి నేత పార్టీ నుంచి వెళ్లిపోయారు. అదే సమయంలో కోటం రెడ్డి బయటకు వెళ్లినప్పటి నుండి వైసీపీపై తీవ్ర స్థాయి పోరాటం చేస్తున్నారు. జగన్ సైతం కోటం రెడ్డి ఎపిసోడ్ పై ఆశ్చర్యానికి గురయ్యారు. పార్టీలో అంతర్గత గొడవల వల్లనే ఇలా జరుగుతోందని చివరికి గుర్తించారు. నెల్లూరు జిల్లాలో జరిగినట్లుగా ప్రకారం జిల్లాలో జరగకూడదని జనగ్ భావిస్తున్నా?. ప్రకాశం జిల్లా కూడా మరో నెల్లూరు జిల్లా కావొద్దు అని ముందు జాగ్రత్తలు తీసుకుంటునట్లు తెలుస్తోంది. ప్రకాశం జిల్లాలో పార్టీ అంతర్గత వ్యవహారాలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించారు. బాలినేని

### రంగంలోకి ఇంటలిజెన్స్...

విషయంలో ఆయన డిమాండ్లు నెరవేరుస్తున్నారు. డీఎస్పీని మార్చేసి.. బాలినేని శ్రీనివాసరెడ్డి అడిగిన వారిని పెట్టారు. ఒకరి నియోజకవర్గాల్లో ఇంకొకరు జోక్యం చేసుకోకుండా చూసేలా ఒప్పందం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. బాలినేని కంట తడి పెట్టడం.. ఆయన అనుచరులు వైసీపీ జెండాలను పక్కన పడేయడం వైసీపీ హైకమాండ్ ను ఆందోళన గురిచేస్తోంది. రాజకీయంగా వేగంగా మారిపోతూండటంతో ప్రకాశం జిల్లా రాజకీయాల పై జగన్ స్వయంగా ఆరా తీయటంతో పాటుగా, జిల్లాలోని పరిస్దితులు,తెలుగు దేశం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతల కదలికల పై కూడా పూర్తి స్థాయిలో నిఘా పెట్టారు. అదే సమయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా సొంత పార్టీలోని నేతలు ఎవరయినా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారా అన్నదికూడా బయటకు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను సహించే ధోరణిలో సీఎం లేరనే సందేశాన్ని - పంపేందుకు కూడ జగన్ వెనుకాడటం లేదు.ఇందుకు అవసరం అయిన అన్ని ఏజెన్సీలు సోషల్ మీడియాను క్షేత్ర పరిస్థితు లు పై నాయకుల కదలికలను నిశితంగా పరిశీలిస్తున్నారు. అందుకే ఎవరైనా టీడీపీతో టచ్ లో ఉంటే వెంటనే వారిని బహిష్కరిస్తారని చెబుతున్నారు. బాలినేని వ్యవహారంలో పార్టీ అనుకూల మీడియా చాలా తెలివిగా వ్యవహరించింది. ఆయన నేరుగా పార్టీలోని నేతలు తనను ఇబ్బంది పెట్టారని కుండబద్దలు కొట్టారు. కానీ, వైసీపీ అనుకూల మీడియాతో మాత్రం ఆ పని ప్రతిపక్షనేతలెవరో చేసినట్టు కథనాలిచ్చారు. బాలినేని బాధపడ్డారన్నారే కానీ, ఆ బాధకు కారణం వైసీపీ నేతలే అనే విషయం మాత్రం దాచి ఉంచారు. అధిష్టానానికి ఆయన చేసిన సూచన కూడా హైలెట్ కాలేదు. ఒకరకంగా వైసీపీ దూరం పెట్టాలనుకుంటున్న నేతలెవరికీ సాక్షి సరైన కవరేజ్ ఇవ్వదు. ఆనం రామనారాయణ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సహా ఇతర నేతల విషయంలో కూడా ఇదే రుజువైంది. ఇప్పుడు బాలినేని వ్యవహారంలో కూడా అదే జరిగింది. ఆయన చెప్పిన అసలు విషయాన్ని మాత్రం హైలెట్ చేయలేదు. ఏదో మొహమాటానికి బాలినేని ఏడ్చారన్నట్టుగా వార్త ఇచ్చారు. అంటే పార్టీ దాదాపుగా బాలినేనిని పక్కనపెట్టడానికే డిసైడ్ అయిందనుకోవాలి. అసలు కప్పులో టీ లేదు, అందులో తుఫాన్ ఎక్కడిది అని ప్రశ్నించిన సజ్జల, బాలినేని ప్రెస్ మీట్లో బాధపడిన తర్వాత మాత్రం రియాక్ట్ కాలేదు. అంతా మీడియా ఊహాగానాలే అన్న పార్టీ ప్రధాన కార్యదర్శి బాలినేని విషయంలో ఏమని సమాధానం చెబుతారో చూడాలి. ఆయన్ను పక్కనపెట్టాలని భావిస్తే మాత్రం ఈ వ్యవహారంపై ఎవరూ నోరు తెరిచే సాహసం చేయరు. పార్టీ ఉద్దేశమేంటో తెలిసిన తర్వాతే నాయకులంతా ఒకరి తర్వాత ఒకరు రియాక్ట్ అవుతారు. ఈ రెండు రోజుల్లో దాదాపుగా పార్టీ నిర్ణయం ఏంటనేది తేలిపోతుంది. దాని ద్వారా బాలినేని భవిష్యత్తు కూడా తేలిపోతుంది. ఐదుసార్లు ఎమ్మెల్యే, రెండుసార్లు మంత్రి.. ఇలాంటి నేత ఎవరైనా ఎంత స్ట్రాంగ్ గా ఉంటారు. కానీ బాలినేని ప్రెస్ మీట్ లో బేలగా మారిపోయారు. ఒకరకంగా ఆయన సింపతీకోసం ఎదురు చూస్తున్నారని తేలిపోయింది. కార్యకర్తలు, అభిమానులకోసం ఎందాకైనా పోరాడతానన్నారు. అంటే వారికోసమే తాను భవిష్యత్ నిర్ణయం తీసుకుంటానని ఇన్ డైరెక్ట్ గా హింట్ ఇచ్చారు. ప్రస్తుతానికి పుకార్లే అని బాలినేని స్వయంగా చెబుతున్నా, ఆయన టీడీపీ, జనసేనతో టచ్ లో ఉన్నారనే మాటలు బలంగా వినపడుతున్నాయి. ఒకవేళ ఆయన వైసీపీని కాదనుకుంటే, కచ్చితంగా ఆరెండు పార్టీల్లో ఏదో ఒకదానిని సెలక్ట్ చేసుకోవాల్సిందే. మరి బాలినేని ఎటువైపు వెళ్తారు, ఏ పార్టీ తీర్థం పుచ్చుకుంటారు. మరికొన్ని రోజుల్లో తేలిపోతుంది. బాలినేని వైసీపీని వీడితే అది కచ్చితంగా వైసీపీకి పెద్ద మైనస్ అనే చెప్పాలి. మిగతా నాయకులు వెళ్లిపోయినా జగన్ లైట్ తీసుకున్నారు, మరి బాలినేని వ్యవహారంలో ఆయన బుజ్జగింపులకు దిగుతారా లేక గతంలో జరిగిన మీటింగే ఫైనల్ అనుకోవాలా అనేది తేలాల్సి ఉంది.

# ఓల్డ్ స్ట్రాటజీ నే నమ్ముకున్న బాబు



తిరుపతి, మే 9, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కుప్పంలో ఈసారి లక్ష మెజారిటీతో రావాలని భావిస్తున్నారు. అందుకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. తాను ఇన్నాళ్లు నమ్మిన నేతలను పక్కనపెట్టి కొత్త వారికి ఇన్‌ఛార్జి బాధ్యతలను చంద్రబాబు అప్పగించారు. ఇది కుప్పం నియోజకవర్గంలో చర్చనీయాంశమైంది. చంద్రబాబు ఎప్పుడూ లేనిది ఇలాంటి నిర్ణయం తీసుకోవడంపై కుప్పం తెలుగుదేశం పార్టీలో పెద్ద చర్చే జరుగుతుంది. చంద్రబాబు ఇన్నాళ్లు నమ్మిన నేతలు తనను ముంచేస్తారని చంద్రబాబు భయపడ్డారా? లేక కొత్త నాయకత్వానికి అప్పగిస్తేనే తప్ప గెలుపు తప్పదని చంద్రబాబు భావించే ఈ నిర్ణయం తీసుకున్నారంటారు మరికొందరు నేతలు. చంద్రబాబుకు కుప్ప నియోజవకర్గంలో ఎదురులేదు. 1989 నుంచి 2019 ఎన్నికల వరకూ వరస గెలుపులతో ఆయన కుప్పంలో తనకు ఎదురులేదని నిరూపించుకున్నారు. ఏడుసార్లు విజయం సాధించిన చంద్రబాబు ఈసారి కూడా గెలుపు కోసం భయపడాల్సిన అవసరం లేదు. అయితే స్థానిక సంస్థల ఎన్నికలలో వచ్చిన ఫలితాలు చంద్రబాబును కొంత ఆలోచింప చేశాయని అంటున్నారు. గత ఎన్నికల్లోనే ఆయన మెజారిటీ ముప్ఫయివేలకు పడి పోయింది. ఇవన్నీ కొంత చంద్రబాబును ఇబ్బంది పెట్టాయంటున్నారు. రాజకీయంగా తనను దెబ్బతీసేందుకు ప్రత్యర్థులు కుప్పం నియోజకవర్గాన్ని టార్గెట్ చేశారని భావిస్తున్నారు. తాను రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించాల్సి రావడంతో కుప్పంలోనే తిష్ట వేసేందుకు వీలు లేదు. అలాగని మొన్నటి వరకూ తనకు అండగా ఉన్న నేతలను నమ్మే పరిస్థితి కూడా లేదు. ఎందుకంటే వారి ఉదాసీన వైఖరి కారణంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి పాలు కావాల్సి వచ్చిందన్నది చంద్రబాబు నమ్మకం. అందుకే తాజాగా కుప్పం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌ను నియమించారు. కంచర్ల శ్రీకాంత్ ఇటీవల జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ నుంచి విజయం సాధించారు. వైసీపీకి పట్టున్న ప్రాంతాల్లో మొదటి ప్రాధాన్యత ఓటుతోనే ఆయన గెలుపొందడంతో కంచర్ల శ్రీకాంత్ చంద్రబాబు దృష్టిలో పడ్డారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కంచర్ల శ్రీకాంత్ అనుసరించిన వ్యూహాలే ఆయనను గెలిపించాయని అందరూ నమ్ముతారు. ప్రత్యర్థి సామాజికవర్గంలోనూ, ఆర్థికంగానూ బలమైన నేత అయినప్పటికీ గెలిచాడంటే శ్రీకాంత్ సమర్థతను కొట్టిపారేయలేం అంటున్నారు టీడీపీ నేతలు. అందుకే ఏరి కోరి చంద్రబాబు కంచర్ల శ్రీకాంత్ కు కుప్పం నియోజకవర్గం బాధ్యతలను అప్పగించారంటున్నారు.వాహనాలు ఆగిపోయిన ఘటన భారత్ లో చోటు చేసుకోలేదు ఆయన స్ట్రాటజీలపై... కంచర్ల శ్రీకాంత్ స్ట్రాటజీలపై నమ్మకం ఉంచిన చంద్రబాబు పూర్తిగా ఆయనకు కుప్పం నియోజకవర్గ బాధ్యతలను అప్పగించారు. దీంతో పాటు సమన్వయ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఇందులో మాజీ ఎమ్మెల్సీ గౌరవాని శ్రీనివాసులు, చంద్రబాబు పీఏ మనోహర్‌లో ఏదో నామమాత్రంగా నియమించారని కుప్పంలో అనుకుంటున్నారు. కుప్పంలో ఏ కార్యక్రమం చేపట్టాలన్నా కంచర్ల శ్రీకాంత్‌కు పూర్తి స్థాయి అధికారాలను అప్పగించారని చెబుతున్నారు. ఆయన చెప్పినట్లే నియోజవకర్గంలో నేతలు నడుచుకోవాలని కూడా చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ ద్వారా నేతలకు చెప్పినట్లు తెలిసింది. మొత్తం మీద తొలిసారి ఒక నేత రాజకీయ వ్యూహాలపై నమ్మకం పెట్టుకుని చంద్రబాబు కీలకస్థానం అప్పగించారని పార్టీలో చర్చ జరుగుతుంది.

# దేవాలయాల్లో ప్లాస్టిక్ బ్యాన్

విజయవాడ, మే 9, ఆంధ్రప్రదేశ్‌లోని దేవాలయాల్లో ఇక నుంచి ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలకాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లతో పాటు ప్లాస్టిక్ కవర్లలో పూజా సామగ్రిని ఆలయాల్లోకి ఇకపై అనుమతించబోమని తేల్చి చెప్పింది. అలాగే ఆలయానికి అనుబంధంగా ఉండే దుకాణాల్లో సైతం ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల అమ్మకాలను నిషేధించనున్నారు. ప్రసాదాల పంపిణీలోనూ చిన్నచిన్న ప్లాస్టిక్ సంచుల వినియోగానికి పూర్తిగా చెక్ పెట్టాలని సంకల్పించింది. తొలి దశలో జూలై 1 నుంచి 6 (ఏ) కేటగిరీగా వర్గీకరించిన ప్రధాన ఆలయాలన్నింటిలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తి స్థాయిలో నిషేధించనున్నారు. ఈ మేరకు ఈవోలకు దేవదాయ శాఖ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.ఆంధ్రప్రదేశ్‌లో ఏడాదికి రూ. 25 లక్షలు, ఆపైన ఆదాయం ఉండే ఆలయాలను దేవదాయ శాఖ 6 (ఏ) కేటగిరీగా వర్గీకరించింది. రాష్ట్రంలో దేవదాయ శాఖ పరిధిలో మొత్తం 24,699 ఆలయాలు, మఠాలు, సత్రాలు ఉండగా... ఇందులో 174 ఆలయాలు, 28 సత్రాలు, మఠాలు 6 (ఏ) కేటగిరీ కిందకు వస్తాయి. జూలై 1 నుంచి ఆయా ఆలయాలు, మఠాలు, సత్రాలలో ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించేందుకు తగిన చర్యలు చేపట్టాలని దేవదాయ శాఖ ఇప్పటికే ఆయా ఆలయాలు, సత్రాల ఈవోలకు ఆదేశాలు జారీ చేసింద. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో గత కొద్ది నెలల నుంచి ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా నిషేధించారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో అమలవుతున్న తరహాలోనే ప్రధాన దేవాలయాల్లో శుభ్రమైన మంచి నీటి సరఫరాకు చర్యలు చేపడతారు. అలాగే మంచి నీటి సరఫరా పాయింట్ల వద్ద స్టీల్ గ్లాస్‌లను అందుబాటులో ఉంచుతారు. భక్తులు ఇంటి నుంచి మంచినీరు తెచ్చుకున్నా గాజు సీసాలు లేదంటే స్టీల్ బాటిళ్లలో తెచ్చుకునేలా విస్తృత ప్రచారం చేయాలని అధికారులు భావిస్తున్నారు.




# రెంటికి చెడ్డ రేవడిలా వాసుపల్లి

విశాఖపట్టణం, మే 9, వాసుపల్లి గణేష్..పేరుకే తెలుగుదేశం ఎమ్మెల్యే.. కానీ చేసేది వైసీపీ భజన. తెలుగుదేశం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత తన కుమారులను వైసీపీలో చేర్చించారు. అక్కడితో ఆగకుండా వైసీపీ అధికార కార్యక్రమాలన్నీ ఈయన తన పర్యవేక్షణలోనే నిర్వహిస్తూ వచ్చారు. అంతేనా తాను గెలిచిన పార్టీ అధినేతపై విమర్శలు చేస్తూ జగన్ దృష్టిలో పడేందుకు శతధా ప్రయత్నాతు చేస్తూ వచ్చారు. విశాఖ సౌత్ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం తరఫున ఎమ్మెల్యేగా విజయం సాధించిన వాసుపల్లి గణేష్ అధికార వైసీపీతో అంటకాగారు. అయితే ఎంత ప్రయత్నించినా ఆయనకు వైసీపీలో అవమానాలే తప్ప ఇసుమంత గౌరవం కూడా దక్కలేదు. ఇంత కాలం ఓపికగా ఎదురు చూసిన వాసుపల్లి గణేష్.. అక్కసంతా వెళ్లగక్కేశారు.ఇంత కాలం తనను అణగదొక్కింది వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అని చెప్పకనే చెప్పేశారు. అంతే కాదు.. జగన్ మళ్లీ సీఎం కావాలంటే ఎంపీలు కాదనీ, గెలిచే ఎమ్మెల్యేలు కావాలని వైసీపీ అధినేతకు హితవు పలికారు. ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ గా విజయ సాయిని తప్పించిన తరువాత వాసుపల్లి గణేష్ గొంతు పెగల్చుకున్నారు. ఇంత కాలం తనకు సీఎంతో అప్పాయింట్ మెంట్ కూడా దొరక్కుండా చేసింది విజయసాయేనని కుండబద్దలు కొట్టారు. తనకు వ్యతిరేకంగా కార్పొరేటర్లను ఎగదోసి..పార్టీలో ఒంటరిని చేసిన విజయసాయి లక్ష్యంగా మాటల తూటాలు పేల్చారు. కార్పొరేటర్లు, రాజ్యసభ సభ్యులు ఉన్నంత మాత్రాన సీఎం కాలేరని జగన్ ను ఒక లాంటి హెచ్చరిక చేశారు. గెలిచే సత్తా ఉన్న తనలాంటి వారిని దూరం చేసుకుంటే వచ్చే ఎన్నికల్లో నష్టం తప్పదని సుతిమెత్తటి వార్నింగ్ ఇచ్చారు.పైకి ఇందంతా విజయసాయిపై ఉన్న ఆగ్రహాన్ని వెళ్లగక్కినట్లు కనిపిస్తున్నా.. వైసీపీ మాత్రం ఆయనను నమ్మడం లేదు. వాసుపల్లి గణేష్ చూపు ఇప్పుడు తెలుగుదేశంపైకి మళ్లిందని అధికార పార్టీ వర్గాలు అంటున్నాయి. అటు తెలుగుదేశం పార్టీకి దూరమై..ఇటు నమ్మిన వైసీపీలో ఒంటరై వాసుపల్లి గణేష్ పరిస్థితి రెంటికీ చెడ్డ రేవడిగా మారిందని పరిశీలకులు అంటున్నారు. ఏది ఏమైనా ఎమ్మెల్యేలు గెలిస్తేనే సీఎం అంటూ వాసుపల్లి గణేష్ చేసిన వ్యాఖ్యలు మాత్రం వైసీపీలో ప్రకంపనలు పుట్టిస్తున్నాయి. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ తరువాత వైసీపీలో దాదాపు సీనియర్లంతా అలకపాన్పు ఎక్కి మౌనవ్రతం పట్టడంతో ఆ పార్టీలో అసంతృప్తి నివురుగప్పిన నిప్పులా ఉంది. రేపు ఎన్నికల ముందు టికెట్ల పంపిణీ సమయంలో ఇది భగ్గుమనే అవకాశం మెండుగా ఉందని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో వాసుపల్లి గణేష్ వ్యాఖ్యలు పార్టీలో వాస్తవ పరిస్థితికి అద్దం పట్టాయని అంటున్నారు.

# బ్లేజ్ వాడ......

విజయవాడ, మే 9, (న్యూస్ పల్స్) బెజవాడను ఎండకొదిలేశారు కార్పొరేషన్ అధికారులు. రోడ్ల విస్తరణకో, మరో దానికో ఏలూరు-బందరు రోడ్లుకిరువైపులా ఒక్క పచ్చని చెట్టు కూడా లేకుండా నరికి అవతల పడేశారు. మండు వేసవిలో ఆ రోడ్డులో ఎక్కడ జనానికి కనీసం నీడ కూడా లేని పరిస్థితి. సిగ్నల్స్ వద్ద వాహనాలు నిలపాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు వాహనదారుల బాధలు ఇన్నిన్ని కావు. రోడ్డు పక్కన వ్యాపారాలు చేసుకునే వారి దుస్థితి చెప్పనలవి కాదు. చెట్లను కూల్చేసి, ఎక్కడా షెల్టర్లు లేకుండా చేసి అధికారులు జనాలను వడదెబ్బకు మీ బాధలు మీరు పడండి అంటూ చేతులు దులిపేసుకునే వారు. కనీసం వేసవిలో ప్రభుత్వ పరంగా బెజవాడ నగరంలో ఒక్కటంటే ఒక్క చలివేంద్ర ఏర్పాటు చేసిన దాఖలాలు కూడా లేవు. ఏవో ప్రైవేటు సంస్థలు అక్కడక్కడా ఏర్పాటు చేసిన చలివేంద్రాలే... దాహార్తులకు దిక్కయ్యాయి.పనుల కోసం విజయవాడకు వచ్చేవారు, చిన్న చిన్న వ్యాపారులు, యాచకుల పరిస్థితి దయనీయంగా ఉంది. ఎండకు తాళలేక సొమ్మసిల్లిపోతున్నా పట్టించుకునే నాథుడే లేడు.ఎండల్లో బయటకు రావద్దు, వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్న హెచ్చరికలతోనే కార్పొరేషన్ అధికారులు, ప్రభుత్వం చేతులు దులిపేసుకుంటున్న పరిస్థతి.రానున్న రోజుల్లో ఎండలు మరింత ముదిరే పరిస్థితి ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలను పరిగణనలోనికి తీసుకునైనా ప్రజలను వడదెబ్బ నుంచి రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని బెజవాడ జనం కోరుతున్నారు.

# జగన్ గేమ్ స్టార్ట్....

నెల్లూరు, మే 9, ఏపీలో నెల్లూరు రాజకీయాలు మరోసారి హాట్ టాపిక్ గా మారాయి. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఇటీవల ముగ్గురు వైసీపీ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు పడింది. ఆ ముగ్గురు తిరుగుబాటు ఎమ్మెల్యేలు టీడీపీ వైపు చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సోదరుడు టీడీపీ జాయిన్ అవ్వగా... త్వరలో కోటంరెడ్డి కూడా టీడీపీ కప్పుకోనున్నారు. ఇప్పటి వరకూ వైసీపీకి షాక్ లు తగలగా... ఇప్పుడు టీడీపీలో ముసలం మొదలైంది. టీడీపీ సీనియర్ నేత, మాజీ జడ్పీ ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి టీడీపీకి షాక్ ఇవ్వనున్నారు. ఆయన తిరిగి వైసీపీ తీర్థం పుచ్చుకుంటున్నట్లు సమాచారం. బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డితో మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి ఇప్పటికే చర్చలు జరుపుతున్నారు. గత కొంత కాలంగా టీడీపీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న బొమ్మిరెడ్డి వైసీపీ వైపు చూస్తున్నట్లు తెలుస్తోంది.బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి గతంలో వైఎస్ఆర్‌సీపీ నుంచి టీడీపీకి జంప్ అయ్యారు. ఇప్పుడు తిరిగి వైసీపీ కండువా కప్పుకునేందుకు సిద్ధమయ్యారని ఆయన అనుచరులు అంటున్నారు. గత ఎన్నికల సమయంలో వెంకటగిరి ఎమ్మెల్యే టికెట్ రాకపోవడంతో బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి వైసీపీకి గుడ్‌బై చెప్పి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీలో ఉన్న ఆయన ఆత్మకూరు టికెట్ పై ఆశలు పెట్టుకున్నారు. అయితే పార్టీ అధిష్ఠానం నుంచి టికెట్‌పై ఎలాంటి హామీ రాకపోవడంతో మరోసారి వైసీపీలో చేరేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తు?న్నారని తెలుస్తోంది. పదేళ్లుగా ఎమ్మెల్యే కావాలనే లక్ష్యంతో పలు పార్టీలు మారిన బొమ్మిరెడ్డికి ప్రతీసారి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఈసారి ఎలాగైనా ఎమ్మెల్యే అవ్వాలనే లక్ష్యంతో పావులు కదుపుతున్న బొమ్మిరెడ్డి... టికెట్ హామీ ఇస్తేనే పార్టీలో చేరే విషయంపై ఆలోచిస్తానని చెప్పినట్లు తెలుస్తోంది.ముందు కాంగ్రెస్ పార్టీలో ఉన్న బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ఆ తర్వాత వైఎస్ఆర్‌సీపీలో చేరారు. అక్కడా ఎమ్మె?ల్యే టికెట్ రాకపోవడంతో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈసారి కూడా ఆత్మకూరు టికెట్ పై పార్టీ నుంచి క్లారిటీ రాకపోవడంతో మళ్లీ వైసీపీలో చేరేందుకు రెడీ అవుతున్నారు. ఇప్పటికే వైసీపీ ముఖ్యనేతలతో టచ్ లో ఉన్న బొమ్మిరెడ్డి...త్వరలో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

# కాకినాడలో మళ్లీ చిరుత భయం

కాకినాడ, మే 9, కాకినాడ జిల్లాలో మళ్లీ పులి భయం నీడలా వెంటాడుతొంది. ఏడాది క్రితం ప్రత్తిపాడు నియోజకవర్గంలో పది గ్రామాల ప్రజలను హడలెత్తించిన పెద్దపులి పదుల సంఖ్యలో మూగజీవాలను పొట్టన పెట్టుకుంది. దీంతో ఈ ప్రాంత ప్రజలకు కంటిమీద కునుకులేని పరిస్థితి ఏర్పడింది. తాజాగా కాకినాడ జిల్లా గండేపల్లి మండలం ఉప్పలపాడులో ఓ లేగ దూడ పై గుర్తు తెలియని జంతువు దాడి చేయడంతో ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామ శివారు పొలాల్లో పశువులపై గుర్తు తెలియని జంతువు దాడి చేసింది. దాడి వల్ల లేగ దూడ శరీరంపై ఉన్న గాయాలను బట్టి దాడిచేసింది పులిగా గ్రామస్తులు అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. మూగ జీవాలపై గుర్తు తెలియని జంతువు దాడితో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఉప్పలపాడు గ్రామంలోని అంకం నూకరాజు అనే రైతు పశువుల పాకలో కట్టివేశాడు. రాత్రి సమయంలో పాకలో కట్టేసున్న దూడపై గుర్తు తెలియని జంతువు దాడిచేసయడంతో ఉదయానికి తీవ్ర గాయాలతో ఉండడాన్ని గమనించాడు యజమాని. ఈవార్త గ్రామంలో తెలియడంతో ఒక్కసారిగా గ్రామస్తులు ఉలిక్కిపడ్డారు. దూడ శరీరంపై ఉన్న గాయాలను బట్టి చిరుతపులి, లేక పులి దాడిలా అనుమానిస్తున్నారు. లేగదూడపై పులి దాడిచేసిందన్న వార్త కొన్ని గంటల వ్యవధిలోనే ప్రచారం జరిగిపోవడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో లేగదూడపై జరిగిన దాడి పెద్దపులికానీ, చిరుత కూడా కాదని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. లేగదూడపై గుర్తుతెలియన జంతువు దాడికి పాల్పడిరదన్న గ్రామస్తుల ఫిర్యాదుతో ఆ ప్రాంతానికి కాకినాడ ఫారెస్ట్ రేంజర్ టి.సత్యనారాయణ పరిశీలించారు. గాయపడ్డ లేగదూడను వైల్ట్ వెటర్నరీ సిబ్బందితో కలిసి గాయాలను పరిశీలించి చివరకు అది చిరుత పులి దాడి కాదని నిర్ధారించారు. దాడి చేసింది రేస్ కుక్క అని, అది అటవీప్రాంతంలో ఉంటుందన్నారు. దీనిపై ప్రజలు ఎటువంటి భయాందోళనలను చెందాల్సిన అవసరం లేదన్నారు. కొన్ని మీడియాల్లో ఇప్పటికే పెద్దపులి దాడి, చిరుతపులి దాడి అంటూ వార్తలు రావడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని, లేగదూడపై దాడి జరిగిన చోట ఎటువంటి పులికి సంబందించిన ఆనవాళ్లు లభించలేదని, అంతేకాకుండా గాయాలనుబట్టి అది పులి దాడి మాత్రం కాదని తేల్చి చెప్పారుకాకినాడ జిల్లాలని సరిగ్గా ఏడాది క్రితం ప్రత్తిపాడు నియోజవర్గంలో ఏడు గ్రామాల ప్రజలను పెద్దపులి కంటిమీద కునుకులేకుండా చేసింది. అప్పట్లో సుమారు 26 పశువులకుపైగా చంపి తిన్న పెద్దపులి ఏక్షణాన ప్రజలపై విరుచకుపడుతుందోనని తీవ్ర భయందోళనలో చివురుటాకుల్లా వణికిపోయారు. ఫారెస్ట్ అధికారులు అనేక బృందాలుగా ఏర్పాడి పెద్దపులిని పట్టుకునేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా చిక్కక దొరకక ముప్పు తిప్పలు పెట్టింది. చివరకు అటవీమార్గం ద్వారానే విశాఖ జిల్లా పరిధిలోని అటవీప్రాంతంలోకి వెళ్లిపోవడంతో కాకినాడ జిల్లా ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# 10న రాష్ట్ర వ్యాప్తంగా పాలిసెట్-2023

**560 కేంద్రాలలో హాజరుకానున్న 1,59,144 మంది విద్యార్థులు**

**గత ఏడాదితో పోల్చితే 21,000 పెరిగిన విద్యార్థుల సంఖ్య**

**సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి**

అమరావతి రాష్ట్రంలో పాలిసెట్-2023 నిర్వహణకు సర్వం సిద్దం చేసామని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరగనుండగా, రాష్ట్రవ్యాప్తంగా 61 పట్టణ కేంద్రాలు, 499 పరీక్షా కేంద్రాలలో 159144 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో 96429 మంది బాలురు, 62715 మంది బాలికలు ఉన్నారని, ఈ పరీక్షకు హాజరవుతున్న బాలికల సంఖ్య మొత్తం విద్యార్థులలో దాదాపు 40శాతంగా ఉందని నాగరాణి వివరించారు. గిరిజన ప్రాంతాలలో చేపట్టిన ప్రత్యేక ప్రచారం ఫలితంగా ఎస్సి విద్యార్థులు 26698 మంది, ఎస్టి విద్యార్థులు 9113 మంది హాజరవుతున్నారన్నారు. సమయపాలన పాటిస్తూ విద్యార్థులు ఉదయం 10 గంటలలోపు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. గత సంవత్సరం (2022)తో పోలిస్తే ఈ సంవత్సరం పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య దాదాపు 21000 పెరిగిందన్నారు. సాంకేతిక విద్యా శాఖ పరంగా చేపట్టిన ప్రత్యేక చర్యలు మంచి ఫలితాలను ఇచ్చినట్లు అయ్యిందన్నారు.పాలిటెక్నిక్ విద్య ప్రయోజనాలు, తద్వారా అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాల గురించి ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించటంలో సఫలీకృతులయ్యారన్నారు. ఇందుకోసం అయా పాఠశాలలో అవగాహనా కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు ప్రేరణ అందించారన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్లలో ఉద్యోగ సాధకుల దినోత్సవాన్ని నిర్వహించటంతో, ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు 4000కు పైబడి ప్లేస్మెంట్లు సాధించిన విషయం విద్యార్థి సమాజంలో విస్తరించిందని చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. మునుపెన్నడూ లేని విధంగా పాలీసెట్-2023 పరీక్షకు హాజరయ్యే ఎస్సి, ఎస్టి విద్యార్థులకు ఫీజు రాయితీ ఇవ్వగా, వారికి రూ.100, ఓసీ, బీసీ విద్యార్థులకు రూ.400 ఫీజుగా నిర్ణయించామని కమిషనర్ వివరించారు. గిరిజన ప్రాంతాల్లోని ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాధికారులతో సమావేశాలు నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యపై అవగాహన కల్పించామన్నారు. 84 ప్రభుత్వ పాలిటెక్నిక్లలో 9000 మంది విద్యార్దులకు పాలిసెట్-2023 కోసం ఉచితంగా కోచింగ్ అందించి, స్టడీ మెటీరియల్ ను సైతం ఉచితంగానే అందచేసామని చదలవాడ నాగరాణి వివరించారు.

## ఘోర రోడ్డు ప్రమాదం?ఇద్దరు దుర్మరణం

అనకాపల్లి అనకాపల్లి జిల్లాలో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కశింకోట బస్సు స్టాప్ సమీపంలో ఆటోను ఒక లారీ ఢీ కొంది. ఘటనలో కాసింకోటకు చెందిన మునగపాక లక్ష్మీ, బయ్యవరం కి చెందిన ఆటో డ్రైవర్ శనివాడ తలుపుల రాజు (32 ) అక్కడికక్కడే మృతి చెందారు. ఆటోలో ప్రయాణిస్తున్న మరో ముగ్గరికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని చికిత్స కోసం 108 వాహనంలోఎన్టీఆర్ హాస్పిటల్ తరలించారుర.

## పెళ్ళి మండపాల వద్ద హిజ్రాలు అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

నూజివీడు ఏలూరు జిల్లా : నూజివీడులోని ఓ వివాహా వేదిక వద్ద డబ్బులు డిమాండ్ చేస్తూ అతిథులు ముందు అసభ్యంగా ప్రవర్తించిన హిజ్రాలపై వధువు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. దాంతో పోలీసులు కళ్యాణవేదికలు, షాపులు, టోల్ గేట్లు వద్ద డబ్బులు వసూలు చేసే హిజ్రాల గ్రూప్ లను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. శుభకార్యాలు వద్ద ఎవరికీ తోచింది వారు ఇస్తే తీసుకుని దీవించి వెళ్ళాలి కానీ,అవమానకరంగా ప్రవర్తినీచి, బెదిరింపులకు పాల్పడి పరువు ప్రతిష్టకు భంగం వాటిల్లేలా చేస్తే కఠిన చర్యలు ఉంటాయనీ హిజ్రాలను హెచ్చరించారు. హిజ్రాల ఆగడాలు శృతి మించితే పోలీసుల సహాయం తీసుకోవాలని సిఐ అంకబాబు సూచించారు.

## మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్ లో దూకి వ్యక్తి ఆత్మహత్య

పెందుర్తి మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్ దూకి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు బాజిజంక్షన్ ప్రాంతానికి చెందిన హేమంత్ గా గుర్తించారు. హెమంత్ కు భార్య,ఇద్దరు పిల్లలున్నారు. హేమంత్ రియల్ ఎస్టేటు వ్యాపారం చేస్తున్నట్లుగా తెలుస్తోంది. అప్పులబాధ, ఫైనన్సార్ ల ఒత్తిడితో మద్యానికి బానిసై ఆత్మహత్య చేసుకున్నట్లుగా అనుమానిస్తున్నారు. పెందుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సోమవారం ఉదయం మేఘాద్రి గెడ్డలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు చెపుతున్నారు. నిన్నటి నుండి గాలింపు చర్యలు చేపట్టగా మంగళవారం రోజు ఉదయం బాడీ దొరికింది. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని కె.జి.హెచ్.కు తరలించారు.

## కృష్ణానదిలో గల్లంతయిన ఇద్దరి మృతదేహాలు లభ్యం

విజయవాడ సోమవారం కృష్ణా నదిలో గల్లంతైన కృష్ణాజిల్లా యనమలకుదురు కు చెందిన ఇద్దరు యువకుల మృతదేహాలు మంగళవారం ఉదయం లభ్యం అయ్యాయి. సోమవారం నాడు నలుగురు యువకులు కృష్ణానదిలో ఈతకు వెళ్లారు. యనమలకుదురుకు చెందిన దాసరి రాజ్ కమల్ (16), విశ్వనాథపల్లి జీవన్ బాబు(15), చంద్ర రత్న రాకేష్ (16), జాన్ బనియన్(16) లలో ఇద్దరు యువకులు రాత్రి గల్లంతైన విషయం తెలిసిందే. మంగళవారం ఉదయం తాడేపల్లి పోలీసులు కృష్ణానదిలో గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు చంద్ర రత్న రాకేష్, జాన్ బనియన్ ల మృతదేహాలను గుర్తించారు. మృతదేహాల్ని మంగళగిరి మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## రైతులను ఆదుకోవాలి టీడీపీ

కాకినాడఇటీవల కురిసిన భారీ వర్షాలు నష్టపోయిన రైతులకు నష్టం కలగకుండా మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకోవాలని లేని పక్షంలో తెలుగుదేశం పార్టీ ఆందోళన చేయడం జరుగుతుందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ తెలిపారు. అందులో బాగానే తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం కరప గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, రూరల్ నియోజవర్గం టిడిపి నాయకులతో కలిసి ర్యాలీగా బయలుదేరి తాసిల్దార్ కార్యాలయంలో ఖీతి మాచరావు కు వినతి పత్రం అందించారు. ఈ ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరో కార్యక్రమంతో జగన్...



విజయవాడ, మే 9, (న్యూస్ పల్స్) 2019 ఎన్నికలకు ముందు వైఎస్ జగన్ పాదయాత్ర చేశారు. తాను అధికారంలోకి వస్తే ఏం చేస్తాననే విషయాన్ని వివరించారు. మరి 2024 ఎన్నికల సంగతేంటి.. ఇప్పుడు అమలవుతున్న పథకాలను కంటిన్యూ చేస్తామని మాత్రమే ఆయన చెప్పగలరు. పాదయాత్రల్లాంటి కార్యక్రమాలు కూడా లేకపోవడంతో అసలు వైసీపీ యాక్టివిటీ ఏంటనేది అనుమానంగా మారింది. ఈ దశలో జగన్ మాస్టర్ ప్లాన్ వేశారు. దాదాపుగా ప్రతి ఇంటినా వైసీపీ నేతలు పలకరించే కార్యక్రమాల లిస్ట్ రెడీ చేశారు. ఏపీలో అధికార వైసీపీ ఎన్నికల సమర శంఖం పూరించింది. అటు నాయకుల్ని, ఇటు ప్రజల్ని ఏమాత్రం ఖాళీగా ఉంచడంలేదు సీఎం జగన్. ఏదో ఒక కార్యక్రమం పేరుతో రెండు వర్గాల్నీ బిజీగా ఉంచుతున్నారు. ఇప్పటికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జోరుగా సాగుతోంది. దీనికి తోడు మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్ అనే కార్యక్రమాలు కూడా పూర్తయ్యాయి. ప్రతి కుటుంబం వద్ద ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయాలు సేకరించారు వైసీపీ నేతలు. మెగా పీపుల్ సర్వే పేరుతో పార్టీయే నేరుగా ప్రజల అభిప్రాయాలు సేకరించింది. ఇదే రూట్లో జగనన్నకు చెబుదాం అంటూ మే 9నుంచి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతోంది రాష్ట్ర ప్రభుత్వం.ఏపీలోకి ఎవరొచ్చినా ఎటు చూసినా వైసీపీ జెండాలే కనిపించాలి. ఏ ఇంటికి వెళ్లినా జగన్ స్టిక్కర్ కనపడాలి, ఏ వీధిలోకి వచ్చినా వైసీపీ నాయకులు హడావిడిగా అటూ ఇటూ తిరుగుతుండాలి. ఎవరిని పలకరించినా వాలంటీర్ అనో, సచివాలయ ఉద్యోగి అనో, సచివాలయ కన్వీనర్ అనో.. లేదా వారికి తెలిసిన వారు అనో.. చెబుతుండాలి. దాదాపుగా వైసీపీ కార్యకర్తలందరికీ చిన్నా చితకా పదవులిచ్చేశారు. వాటి వల్ల ఏమాత్రం లాభం ఉంటుందనే విషయం పక్కనపెడితే... ఆ పదవుల ద్వారా వారిలో ఆత్మ విశ్వాసం వచ్చేసింది. ఆ పదవుల్ని అడ్డుపెట్టుకునే చాలామంది సచివాలయాల్లో పనులు చక్కబెట్టుకుంటున్నారు. ఒకరకంగా చిన్న చిన్న పదవులతో కూడా వైసీపీ కేడర్ బాగా సంతృప్తి పడుతోందనే చెప్పాలి. సమస్యలనేవి బర్నింగ్ టాపిక్ గా ఉంటే, ప్రజలు అవి పరిష్కారమయ్యాయా, లేదా అనే విషయాన్ని పట్టించుకోరు. తమ తరపున ఏదో ఒకటి జరుగుతోందనే భ్రమలో ఉంటారు. ఇదే కాన్సెప్ట్ తో జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాన్ని తెరపైకి తెచ్చారు. ఏళ్ల తరబడి జిల్లా స్థాయిలో స్పందన కార్యక్రమాల్లో అర్జీలు ఇచ్చి విసిగి వేసారి పోయిన ప్రజలు, కొత్తగా జగన్ ఇచ్చిన హెల్ప్ లైన్ నెంబర్ కి కాల్ చేయాలి. వాటిలో జెన్యూన్ ప్రాబ్లమ్స్ ని గుర్తించి అధికారులు, సీఎం జగన్ దగ్గరకు తీసుకెళ్తారు. ఆయన వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేస్తారు. జాగ్రత్తగా గమనిస్తే.. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి పెద్ద తేడా లేదు. ఇందులో జగనన్నే మా భవిష్యత్ అనే మరో కార్యక్రమం కూడా కలసి ఉంది. వీటన్నిటి లక్ష్యం ఒక్కటే.. ప్రతి ఓటరునీ వైసీపీ నాయకులు పలకరించారి, పరామర్శించాలి, ఎవరు ఎటువైపు ఉన్నారో తెలుసుకోవాలి. నేరుగా సీఎం జగన్ పరిస్థితులను అంచనా వేసేందుకు జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం రూపొందించారు. దీనివల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉంటుందో కానీ, పార్టీ పరంగా వైసీపీకి మాత్రం మైలేజీ వస్తుందని చెబుతున్నారు.

# బానిసలకంటే హీనంగా జూనియర్ పంచాయితీ సెక్రటరీలు



**ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు**

**టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ**

హైదరాబాద్ మీ ప్రభుత్వంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శుల పరిస్థితి బానిసల కంటే హీనంగా తయారైంది. వాళ్లతో గొడ్డు చాకిరీ చేయించుకోవడమే తప్ప, వారి హక్కులను పరిరక్షించడంలో ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు అయన సీఎం కేసీఆర్ కు ఒక బహిరంగ లేఖ రాసారు. . న్యాయంగా వారికి దక్కాల్సిన హక్కు అయిన..ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని గత 12 రోజుల నుంచి సమ్మె చేస్తున్న మీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు అయిన లేదు. ఎంత సేపు రాజకీయాలే తప్ప జూనియర్ పంచాయితీ కార్యదర్శుల గోసను పట్టించుకునే సోయి లేకుండా పోయింది.మీ ప్రభుత్వం దేశంలోనే మా పంచాయితీలు ఆదర్శం అందుకే కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇస్తుంది అని గొప్పలు చెప్పుకుంటోంది. ఆ గొప్పల వెనుక పగలనక రాత్రనక కుటుంబాన్ని సైతం పట్టించుకోకుండా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పడిన శ్రమ ఉంది. వారి కష్టంతో రాష్ట్రంలో గ్రామపంచాయితీలకు 79 అవార్డులు వచ్చిన విషయాన్ని మరిచిపోవద్దు. ఇంత చేసి మీకు అవార్డులు తెస్తే వారి సర్వీసులను రెగ్యులర్ చేయకుండా వేధించడం ఎంత వరకు సహేతుకం. వారి కష్టానికి మీ ప్రభుత్వం ఇచ్చే రీవార్డు ఇదేనా అని ప్రశ్నించారు. తెలంగాణ వస్తే కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఉండవు అంటూనే 2018 నూతన పంచాయితీరాజ్ చట్టం మేరకు గ్రామాల అభివృద్ధి కోసం బాండ్ లేబర్ మాదిరిగా మూడేళ్ల ప్రొబేషన్ పీరియడ్ తో 2018 జూనియర్ పంచాయితీ కార్యదర్శుల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇచ్చి 2019 ఏప్రిల్ 12న 9,355 మందిని పలు రకాల షరతులను విధించి రూ. 100 బాండ్ పేపర్ మీద సంతకాలు తీసుకొని ఉద్యోగాల్లోకి తీసుకున్నారు. ప్రొబేషనరీ మూడేళ్ల పీరియడ్ 2022, ఏప్రిల్ 11న పూర్తయింది. అయితే వారిని రెగ్యులర్ చేయకుండా ప్రొబేషన్ టైమ్ మరో ఏడాది పెంచుతున్నట్లు సీఎం హోదా మీరు అసెంబ్లీ లో ప్రకటన చేశారు. ఆ సందర్భంగా అసెంబ్లీ సాక్షిగా ప్రొబేషన్ పీరియడ్ తర్వాత జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తానని మీరు హామీ ఇచ్చారు. దిక్కులేని పరిస్థితుల్లో పంచాయితీ కార్యదర్శులు సమ్మెకు దిగారు. ఇటువంటి సమస్యలను సావధానంగా విని పరిష్కరించాల్సిన ప్రభుత్వమే సమ్మె విరమించి ఉద్యోగాల్లో చేరకుంటే తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడటం మీ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో 56 రకాల విధులను అప్పగించి రోజు 10 నుంచి 12 గంటలపాటు జూనియర్ పంచాయితీ కార్యదర్శులతో వెట్టి చాకిరి చేయించుకుంటోంది మీ ప్రభుత్వం. రోజు రోజుకు నిర్వహించాల్సిన బాధ్యతలు పెరగుతుండటం, మితిమీరిన ఒత్తిడితో పంచాయితీ కార్యదర్శులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు. ఇప్పటికే స్థానిక రాజకీయాల కారణంగా రాష్ట్రంలో దాదాపు 1500 మంది ఉద్యోగాలు వదిలేశారు. ఇతర అనారోగ్య సమస్యలతో 44 మంది వరకు మృతి చెందారా అన్నారు. మీ దౌర్భగ్యం కారణంగాపంచాయితీ కార్యదర్శులు ఉద్యోగాల రెగ్యులరైజేషన్ కోసం రోడెక్కే పరిస్థితి వచ్చింది. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకే దిక్కులేకపోతే రాష్ట్రంలో పాలన ఉన్నట్టా లేనట్టా! ఇప్పటికైనా పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాల్సిన బాధ్యత మీపైన ఉంది. లేనిపక్షంలో వారి పోరాటానికి కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలవడమే కాక... వారి తరపున ప్రత్యక్ష కార్యచరణకు సైతం సిద్ధమవుతామని అన్నారు.

## మరుగుదొడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

గూడూరు నిరంతరం రద్దీగా ఉండే ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను ఎమ్మెల్యే వరప్రసాద్ ఆర్ డి ఓ కిరణ్ కుమార్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ దేవసేనమ్మ కమిషనర్ సాయినాథ్ ప్రారంభించారు.ఎమ్మెల్యే వరప్రసాద్ మాట్లాడుతూ పాత బస్టాండ్కు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రతిరోజు ప్రజలు వస్తూ ఉంటారని వారికి ఇప్పుడు ఉన్న సులభ కాంప్లెక్స్ అధిక మొత్తంలో డబ్బులు తీసుకుంటున్నందువల్ల ప్రజలు అక్కడికి వెళ్లకుండా బహిరంగం మూత్ర విసర్జన చేస్తున్నారని అన్నారు ప్రజలకు సౌకర్యంగా ఉచితంగా మున్సిపాలిటీ ద్వారా టాయిలెట్లను ఏర్పాటు చేయడం జరిగిందని నిరంతరం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు

## మోడీ బంధంలో ఇరుకున్న జగన్

**చట్రం నుంచి బయటపడితే జైలే**

**జగన్, మోడీలకు వ్యతిరేకంగా ప్రచారం**

**సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ వెల్లడి**

ఒంగోలు,మే9 : దేశానికి పట్టిన పీడ..చీడ మోడీ అని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ తెలిపారు. మోడీ పీడ వదిలించుకుంటే తప్ప దేశానికి దశమారదని అన్నారు. దేశాన్ని రక్షించండి.. మోదీని ఓడించండి అనే నినాదంతో దేశ వ్యాప్తంగా ముందుకు వెళ్తామనినారాయణ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో మాత్రం మోదీ, జగన్ హటావో అంటూ కార్యక్రమాలు చేపడతామన్నారు. జగన్, మోదీ ఇద్దరు రహస్య బంధం కొనసాగిస్తున్నారని ఆరోపించారు. జగన్ చరిత్ర, దుర్యోధనుడి చరిత్ర ఒకేలా ఉంటాయని వ్యాఖ్యలు చేశారు. జగన్కు అచ్చోసిన ఆంబోతుల్లా 30 మందికి పైగా సలహాదారులు ఉన్నారన్నారు. రాజన్న పేరు చెప్పి ఆయనకే జగన్ మూడు నామాలు పెడుతున్నారని మండిపడ్డారు. బటన్ నొక్కితే సమస్యలు పరిష్కారం కావని హితవుపలికారు. బంకర్లలో కూర్చుని జగనన్నకు చెప్పండి అంటే ఎలా చెప్పగలరని ప్రశ్నించారు. మోదీ చట్రం నుంచి బయటకు వచ్చిన మరుక్షణం జగన్ జైలుకు వెళ్తారన్నారు. బీజేపీతో సయోధ్య ఉన్న పార్టీలతో జతకట్టేది లేదని స్పష్టం చేశారు. మణిపూర్ ఘటనల నేపథ్యంలో అక్కడి నుంచి బయటకు రావాలంటే రూ.2500 ఉన్న టికెట్ ధరలను రూ.25 వేలు చేశారని మండిపడ్డారు. ఎయిర్ పోర్టులు ప్రజల సొమ్ముతో కట్టి విమాన సర్వీసులను మాత్రం ప్రైవేట్ వాళ్లకు ఇవ్వటం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తున్నారన్నారు. విశాఖ ఉక్కు రాష్ట్ర ప్రభుత్వాలు కొనాలంటే ఇవ్వమంటున్నారని.. కేవలం ప్రైవేట్ వాళ్ళకే ఇస్తారట అంటూ సీపీఐ నేత ఆగ్రహం వ్యక్తం చేశారు. అదానీ కృత్రిమంగా సృష్టించిన ఆర్థిక వ్యవస్థను అమెరికా సంస్థ గుర్తించి బయటకు తెచ్చిందన్నారు. ప్రధాని మోదీ సహకారంతోనే అదానీ ఆ స్థాయికి ఎదిగారన్నారు. మోదీకి 30 మంది దత్త పుత్రులు ఉన్నారని.. వాళ్ళే దేశాన్ని దోచుకుంటున్నారని తెలిపారు. బీజేపీని వ్యతిరేకించిన రాష్ట్ర ప్రభుత్వాలపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. కేరళ ప్రభుత్వాన్ని ఏమి చేయలేక బీజేపీ చొరవతో సినిమా తీయించారని విమర్శించారు. కర్ణాటకలో గెలుపు కోసం మోదీ మతాల మధ్య చిచుపెడుతూ అడ్డదారులు తొక్కుతున్నారని మండిపడ్డారు. అదానీ, మోదీ బంధాన్ని ప్రశ్నించినందుకు రాహుల్ గాంధీకి రెండేళ్ల శిక్ష వేయించి అనర్హత వేటు గురయ్యేలా చేశారన్నారు. ఏపీలో అడుగడుగునా మోదీకి సీఎం జగన్ అనుకూలంగా ఉన్నారన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రయోజనాలకు బీజేపీ గండి కొడుతున్నా మద్దతు ఇస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. మోదీ, జగన్ ఇద్దరూ కవల పిల్లలన్నారు. రాహుల్ గాంధీని చూసి మోదీ బయపడ బట్టే నిలువ నీడ లేకుండా చేశారని నారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## ఏసీబీ వలలో జీజీహెచ్ జూనియర్ అసిస్టెంట్

కాకినాడ కాకినాడ జీజీహెచ్ జూనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ ఇంట్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయనే సమాచారంతో సోదాలు చేపడుతున్నట్లు ఏసీబీ అదనపు ఎస్పీ సౌజన్య తెలిపారు. సత్యనారాయణ ఇంటితో పాటు అతని కార్యాలయం, బంధువుల ఇళ్లల్లోనూ ఐదు బృందాలుగా విడిపోయి సోదాలు చేస్తున్నట్లు వివరించారు.అతని పనిచేసే జీజీహెచ్లో మొత్తంగా 6 చోట్ల ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో సత్యనారాయణ నివసించే ప్రాంతంలో పలు ఆస్తులను గుర్తించారు.అలాగే సుమారు 60 కాసులు బంగారం, 860 గ్రాముల వెండి వస్తువులను అధికారులు సీజ్ చేశారు. ఈ సోదాలలో బంగారు, వెండి వస్తువులను, విలువైన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్పీ సౌజన్య వెల్లడించారు. వీటి విలువ సుమారు. 7 కోట్లు పైబడి ఉంటుందని ఏఎస్పీ తెలిపారు. సోదాలు అనంతరం సత్యనారాయణను రాజమహేంద్రవరం ఏసీబీ కోర్టుకు తరలించనున్నట్లు పేర్కొన్నారు.

## క్రికెట్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే

గూడూరు చిన్నతనం నుండి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించేందుకు నిరంతరం కష్టపడాలని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ సూచించారు. గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ల్లూరు జిల్లా క్రికెటర్ అసోసియేషన్ గూడూరు క్రికెట్ క్లబ్ ,అల్లూరు ఆదిశేషారెడ్డి కనుమూరు హరిచంద్ర రెడ్డి,క్రికెట్ క్లబ్ ,సంయుక్తంగా ప్రతి సంవత్సరం సమ్మర్ లో క్రికెట్ కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తారు ఈ సంవత్సరం నేటి నుండి క్యాంపు ప్రారంభమైంది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వరప్రసాద్ క్రికెట్ ఆడి కోచింగ్ ను ప్రారంభించారు ఎమ్మెల్యే వరప్రసాద్ మాట్లాడుతూ చిన్నతనం నుండి ఏ రంగానైతే ఎంచుకుంటారో దాంట్లో ఉన్నత స్థాయికి వెళ్లేందుకు నిరంతరం కష్టపడాలని విద్యార్థులకు సూచించారు మనకు హాని కలిగించే రెండు లక్షణాలు ఉంటాయని అవి లగ్జరీ ,లేసినెస్ ను జయించి చదువుల్లో గాని క్రీడల్లో గాని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నిర్వాహకులు శ్రీనివాసులు రెడ్డి ,డాక్టర్ జనార్దన్ రెడ్డి , ముని గిరీష్,లవ కుమార్,వెంకటరమణయ్య పాల్గొన్నారు

# కార్పొరేట్ విద్యాసంస్థలలో ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలి




## జిల్లా విద్యా శాఖ అధికారులు ఆదేశాలను లెక్క చేయని కార్పొరేట్ విద్యాసంస్థలు
## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జిల్లాలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు
## సెలవు రోజులలో తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి
## పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా

కర్నూలు, మే 9విభారె న్యూస్ : కర్నూల్ జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి డి ఎస్ యు) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు అఖండ,మహేంద్ర బాబు డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ గాంధీ విగ్రహం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు అఖండ, మహేంద్ర బాబు పివైఎల్ జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తుగా అడ్మిషన్లు చేపట్టడం జరుగుతుందన్నారు జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రకటనలు చేసిన ఆ ప్రకటనను ఏమాత్రం పట్టించుకోకుండా అడ్మిషన్లు చేస్తూ నగరంలో వివిధ సంస్థలకు సంబంధించిన ప్రచార ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారన్నారు. నారాయణ శ్రీచైతన్య, ఎస్ ఆర్, బాష్యం, ఎడిఫై, ఢిల్లీ, బిర్లా, హోలీనా,ఇండస్, మౌంటెస్వరి, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కార్పొరేట్ విద్యాసంస్థలు పర్మిషన్ లేకపోయినా కూడా ఇప్పటికే అడ్మిషన్లు పూర్తి చేశారన్నారు. ఈ నెలలో చేసుకుంటే ఒక ఫీజు జూన్ మాసంలో చేసుకుంటే ఒక ఫీజ్ అని తల్లితండ్రులకు మాయమాటలు చెప్పి కార్పొరేట్ విద్యా సంస్థలు అడ్మిషన్లు చేస్తున్నారన్నారు. ఇప్పటికే కొన్ని విద్యాసంస్థల్లో అడ్మిషన్లు పూర్తి అయినాయని బోర్డులు కూడా ఏర్పాటు చేశారన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు పేపర్ ప్రకటనలకు మాత్రమే పరిమితమయ్యారు తప్ప ఎక్కడ కూడా ప్రత్యక్షంగా సందర్శించింది లేదన్నారు. డీఈఓ గారు ఆర్ ఐ ఓ గారు తక్షణమే కార్పొరేట్ విద్యాసంస్థలను సందర్శించి అడ్మిషన్లు విద్యాసంస్థల పై చర్యలు తీసుకొని సీజ్ చేయాలన్నారు. అదేవిధంగా నగరంలో పలు కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలు సెలవు దినాలలో కూడా విద్యార్థులకు మానసిక ఉల్లాసం లేకుండా తరగతులు నిర్వహిస్తున్నారు. తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థల యాజమాన్యులు భయపెడుతూ వారు కచ్చితంగా తరగతులకు హాజరుకావాలని హుకుం జారీ చేస్తున్నారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ఇలాంటి విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు రమణ, నగర నాయకులు రాము,మంజు సమీర్,మను,రారాజు తదితరులు పాల్గొన్నారు.

# 14న విజయవాడలో రాష్ట్రస్థాయి గిరిజన మేధావుల సదస్సును జయప్రదం చేయండి



## గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్

నంద్యాల మా ప్రతినిధి మే 9 విభారె న్యూస్ :-గిరిజన మేధావులు ఉద్యమ కార్యచరణలో పాల్గొనండిరాష్ట్ర ప్రభుత్వం బోయ, వాల్మీకులు, బెంతు ఊరియాలను ఎస్టీ జాబితాలో చేరిస్తే ఒప్పుకునేది లేదని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు. శాసనసభలో చేసిన తీర్మానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్తో ఈనెల 14న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన ముఖ్య నాయకులతో కలిసి తెలిపారు.మంగళవారం నంద్యాల పట్టణంలోని స్థానిక ఎస్టి కాలనీలో జిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్ అధ్యక్షతన అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి గిరిజన మేధావుల సదస్సు చలో విజయవాడ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇంకా అభివృద్ధికి ఆమడ దూరంలో నివసిస్తున్న గిరిజనులపై మరో వ్యక్తులను తీసుకొచ్చి ఏకంగా అసెంబ్లీలో తీర్మానం చేయడం సరికాదన్నారు. ఎస్టిలో ఇతరులను చేర్చితే రాజకీయ, సామాజిక, ఆర్థికంగా వెనుకబడిన గిరిజనులు వారి చేతిలో చితికిపోవడం ఖాయమన్నారు. అది గిరిజనుల గొంతు కోసే తీర్మానమని అది రాజ్యాంగ విరుద్ధమని రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం రాజకీయ ప్రయోజనాల కోసం గిరిజన జాతిని అంతం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు.అందరూ కలిసికట్టుగా సంఘటితమై 14వ తేదీన విజయవాడ మహానగరంలో జరిగే రాష్ట్రస్థాయి గిరిజన మేధావుల సదస్సును జయప్రదం చేసి విజయవంతం చేయాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. పార్టీలకు, సంఘాలకు, రాజకీయాలకు, అతీతంగా జరిగే ఈ సదస్సును మేధావులు, ఉద్యోగులు, యువకులు, మహిళలు, డాక్టర్లు, టీచర్లు ప్రతి ఒక్కరు పాల్గొని వారి అభిప్రాయాలను వ్యక్తపరచాలని తెలియజేశారు. ఈ సమావేశంలో జిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, కరివేన రవీంద్రా నాయక్,నాగేష్ నాయక్, వైస్ ఎంపీపీ శంకర్ నాయక్, శ్రీశైలం ఇన్చార్జి రాము నాయక్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శంకర్ నాయక్,భానుముక్కల బాలు నాయక్, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

# ఎంపీ ని బర్తరఫ్ చేయాలి ఏఐటీయూసీ ధర్నా







కర్నూలు, మే 9విభారె న్యూస్ :ఢిల్లీలో రెజ్లర్ల పై పోలీసుల లాటి చార్జీ ఖండిస్తూ రెజ్లర్లపై లైంగిక వేధింపులు కు పాల్పడిన ఎంపి బ్రిడ్జ్ భూషణ్ శరన్ సింగ్ పై ఫోక్స్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఏఐటీయూసీ జాతీయ సమితి పిలుపు మేరకు కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి నగర కార్యదర్శి బి చంద్రశేఖర్ అధ్యక్షతన వహించగా ఏఐటియుసి రాష్ట్ర నాయకులు ఎస్ మునియప్ప జై లలితమ్మ ఎన్ మనోహర్ మాణిక్యం హాజరై ప్రసంగిస్తూ దేశ ప్రతిష్టను ప్రపంచ దేశాలకు చాడిచెప్పి బంగారు పతకాలు సాధించిన మహిళా రేజర్లపై వేధింపులు ఆపడంలో బిజెపి ప్రభుత్వం విఫలం చెందిందని వారు విమర్శించారు తక్షణమే బిజెపి ఎంపీ ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ పథకాలు వచ్చినప్పుడు ఫోటోలు దిగి ఇప్పుడు వారి సమస్యలను పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి టి రామాంజనేయులు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సెక్రెటరీ డిసి రెహమాన్ రేణుక పురుషోత్తం శైలజ రాము తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత కరాటే శిక్షణ ప్రారంభం



కర్నూలు, మే 9విభారె న్యూస్ :కర్నూలు నగర సమితి ఆధ్వర్యంలో స్థానిక సిఆర్ భవన్ నందు విద్యార్థులకి వేసవి సెలవులను పురస్కరించుకొని నెల రోజులపాటు ఉచిత కరాటే శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బీసన్న అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప, సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, కారుమంచి కరాటే మాస్టర్ హుస్సేన్ భాషలు పాల్గొన్నారుఈ సందర్భంగా మునెప్ప, రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దినదినము మారుతున్న మనిషి జీవన ప్రయాణంలో విద్యార్థులు కార్పొరేట్ విద్యా విధానాలతో అనేక ఒత్తిళ్ళకి లోన్ అవుతూ సెల్ ఫోన్లకి టీవీలకే పరిమితం అవుతూ శారీరక దృఢత్వం పైన మానసిక వికాసం పైన దృష్టి సారించకపోవడంతో అతి చిన్న వయసులోనే అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని అలాంటి సందర్భంలో ఏఐవైఎఫ్ నగర సమితి ఆధ్వర్యంలో ఉచిత కరాటే శిక్షణ ఇవ్వడం సంతోషించదగ్గ విషయమని వారు కొనియాడారు ఈ అవకాశాన్ని

## అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్

నగరంలోని విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకొని శారీరక దృఢత్వా, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవడానికి కరాటే శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని దీనివల్ల విద్యార్థుల్లో సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెరగడమే కాకుండా నేడు సమాజంలో పెరిగిపోతున్న పెడ ధోరణలు నుండి విద్యార్థిని విద్యార్థులు వారిను వారు రక్షించుకోవడానికి ఆత్మ రక్షణకు కూడా కరాటే ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, కారుమంచి మాట్లాడుతూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత కరాటే శిక్షణకు సహకరించాలని కోరగానే పూర్తి స్థాయిలో సహకరిస్తానని నెల రోజులపాటు వారి పనులను పక్కనపెట్టి విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో కూడిన కరాటే నేర్పడానికి ముందుకు వచ్చిన కరాటే మాస్టర్ కి వారు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ నెల రోజులపాటు జరిగే ఉచిత కరాటే విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని వారి జీవన విధానాల్లో మార్పు తెచ్చుకునే విధంగా మంచి క్రమశిక్షణతో కరాటేకి ప్రతిరోజు హాజరై మానసిక ఉల్లాసాన్ని పొందడంతో పాటు శిక్షణ అనంతరం కరాటే మాస్టర్ ఇచ్చే సర్టిఫికెట్ విద్యార్థుల స్కూళ్లలో జరిగే పోటీలకు సైతం ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బాబయ్య జిల్లా సమితి సభ్యులు శేషన్న కాసిం బాలు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్ నగర కార్యదర్శి మునిస్వామి నగరనాయకులు విజయ్ విద్యార్థిని విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్పందన సమస్యలను సంతృప్తి స్థాయిలో పరిష్కరించడమే జగనన్నకు చెబుదాం కార్యక్రమ ప్రధాన లక్ష్యం


## వినతుల పరిష్కారం కోసం 1902 టోల్ ఫ్రీ నెంబర్




నంద్యాల మా ప్రతినిధి మే 9 విభారె న్యూస్ :-స్పందన వినతులను సంతృప్త స్థాయిలో పరిష్కరించడమే జగనన్నకు చెబుదాం కార్యక్రమ ప్రధాన లక్ష్యమని ఆ దిశలో అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ తో పాటు ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ భాషా, ఐడిసి చైర్మన్ కర్రా గిరిజ, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ నిశాంతి.టి, అడిషనల్ ఎస్పి రమణ, డిఆర్ఓ పుల్లయ్య, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ప్రజా విజ్ఞప్తులు సంతృప్త స్థాయిలో పరిష్కరించడమే జగనన్నకు చెబుదాం కార్యక్రమ ప్రధాన లక్ష్యమని సమస్యలను పరిష్కరించేందుకు అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ పెట్టి చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. వినుతుల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు నిర్ణీత గడువులోగా నాణ్యమైన ప్రభుత్వ సేవలందించే ఉద్దేశంతో 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు సచివాలయంలో మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే స్పందనలో సచివాలయ సిబ్బంది హాజరై వినతులు స్వీకరించి మండల స్థాయిలోనే అధికారులు ప్రత్యక్ష పర్యవేక్షణ జరిపి పరిష్కరిస్తే 90 శాతం సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలను పొందడంలో ఎలాంటి సమస్యలున్నా తెలియ చేయవచ్చన్నారు. సంక్షేమ పథకాలు, వైఎస్సార్ పెన్షన్ కానుక, రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ సేవలు పొందడంలో ఏమైనా అవాంతరాలు ఎదురైతే ఫిర్యాదు చేయవచ్చన్నారు. రెవెన్యూ రికార్డులకు సంబంధించి ఏమైనా సమస్యలున్నా, ప్రభుత్వ సేవలకు సంబంధించి మరే ఇతర ఇబ్బందులున్నా జగనన్నకు చెబుదాం ద్వారా పరిష్కారం కోసం 1902 టోల్ ఫ్రీ నెంబర్కు కాల్ చేయాలన్నారు. ఎస్ఎంఎస్ ద్వారా పౌరులు ఎప్పటికప్పుడు తమ ఫిర్యాదుల స్థితి, పరిష్కారం గురించి తెలుసుకునే వీలుంటుందన్నారు. జిల్లాలోని ప్రజలందరూ 'జగనన్నకు చెబుదాం' 1902 టోల్ ఫ్రీ నెంబర్ ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

# 32 వార్డు శానిటరీ సెక్రటరీకి మూడు రోజుల జీతం కోత

నంద్యాల మా ప్రతినిధి మే 9 విభారె న్యూస్. :- నంద్యాల పట్టణంలో గల బొమ్మలసత్రం 32 వార్డు శానిటరీ సెక్రటరీకి మూడు రోజుల జీతం మరియు సంజాయిషీ నోటీసులు జారీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి తెలిపారు .. మంగళవారం నాడు ఓ ప్రకటనలో మాట్లాడుతూ 32 వార్డు సచివాలయం ను సోమవారం నాడు హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ తో కలసి అకస్మిక తనిఖీ చేసి సచివాలయ రికార్డులను. సిబ్బంది మూమెంట్ రిజిష్టర్ ను పరిశీలించామని . . అందులో భాగంగా శానిటరీ సెక్రటరీ రాజు నాయక్ ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైరుహాజరైనారని తెలిపారు. కావున శానిటేషన్ సెక్రటరీ రాజు నాయక్ కు మూడు రోజుల జీతం కోత విధిస్తూ అలాగే క్రమ శిక్షణ లో భాగంగా మెమో అందిన 24 గంటల లోపు సంజాయిషీ ఇవ్వాలని నోటీసులు జారీ చేసామని కమిషనర్ రవి చంద్రా రెడ్డి తెలిపారు.




# కడియూనికి పవన్ కళ్యాణ్



కాకినాడ, మే 9, అకాల వర్ష బాధిత రైతులను పరామర్శించేందుకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా రంగంలోకి దిగుతున్నారు. బుధవారం తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించనున్నారు. కడియంలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పవన్ పరామర్శిస్తారు. తర్వాత కొత్తపేట మండలం ఆవిడిలో రైతులతో ముఖాముఖి నిర్వహిస్తారు. పవన్ కల్యాణ్ ప్రస్తుతం ఒరిజినల్ గ్యాంగ్ స్టర్ ఓజీ సినిమా షూటింగ్‌లో ఉన్నారు. ప్రస్తుతం మహారాష్ట్రలో ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. అయితే అకాల వర్షాల కారణంగా తూ.గో, ప.గో రైతులు తీవ్రంగా నష్టపోయినప్పటికీ ప్రభుత్వం పెద్దగా స్పందించకపోవడంతో.. రైతులకు మద్దతుగా రంగంలోకి దిగాలని నిర్ణయించుకున్నారు. చివరి క్షణంలో ఖరారైన పర్యటన అయినప్పటికీ జనసైనికులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కడియం మండంలలో జనసేన పార్టీ విజయం సాధించింది.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 4.50 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. సుమారు 16 లక్షల మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందని అంచనా వేశారు. కాకినాడ, రాజమహేంద్రవరం, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో ప్రస్తుతం 60 శాతం కోతలు పూర్తయ్యాయి. 7.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చింది. ప్రభుత్వం కేవలం మూడు లక్షలు మెట్రిక్ టన్నులే కొనుగోలు చేసింది. మిగిలిన 4.50 లక్షల టన్నుల్లో 1.50 లక్షల టన్నులు ప్రయివేట్ వ్యాపారులు కొనుగోలు చేసినట్లు అంచనా. మిగతా ధాన్యం రైతుల కళ్లాల్లో, ఆరుబయట ఉంది. ఈ మధ్యలో అకాల వర్షాలకు ధాన్యం తడిచిపోయాయి. తడిచిన ధాన్యం కొనుగోలుకు అధికారులు నిబంధనల పేరుతో జాప్యం చేస్తున్నారు. మొలక వచ్చిందని, రంగు మారిందని, తేమ శాతం అధికంగా ఉందని చెప్తుండడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కళ్లాల్లోనూ, ఆరుబయట ఉన్న ధాన్యాన్ని రక్షించుకోవడానికి ఒక్కో బరకాకు రోజుకు రూ.25 చొప్పున అద్దె చెల్లించాల్సి వస్తోంది. గోనె సంచులు ఇస్తే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొస్తామని రైతులు అంటున్నా అధికారుల్లో స్పందన లేదు. తేమ శాతం, నూక, తాలు పేరిట మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ క్వింటాలుకు రూ.150 నుంచి రూ.300 చొప్పున వసూలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు ఆదుకుంటామని ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు అమల్లో కి రావడంలేదు . మొలకెత్తిన, రంగుమారిన ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం నుంచి ఎటువంటి ఉత్తర్వులూ రాకపోవడంతో ఆందోళనతో ఉన్నారు. నిబంధనలు సడలించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, మద్దతు ధర కల్పించాలని కోరుతున్నారు. ఇటీవల టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటించిన సమయంలో కొంత మేర కొనుగోలు చేశారు. ఇప్పుడు పవన్ పర్యటనకు వస్తున్నందున పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తారని అంచనా వేస్తున్నారు

# జేసీబీ లతో దేవుడు విగ్రహాలు కూల్చిన ప్రభుత్వ అధికారులు

అనంతపురం జేసీబీలో ఆలయ విగ్రహాలను ప్రభుత్వ అధికారులు కూల్చిన వైనం వివాదానికి దారి తీసింది. అర్ధరాత్రి సమయంలో అనుమతి లేకుండా దేవుడు విగ్రహాలు ఇలా కూల్చడం పై పలు హిందూ సంఘాలు మండిపడుతున్నాయి. అనంతపురం జిల్లా లో టవర్ క్లాక్ వద్ద ఉన్న వాసవీ ఆలయ ఆర్చ్ కూల్చివేత వివాదాస్పదమవుతోంది. సోమవారం ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా అర్ధరాత్రి సుమారు 11 గంటలకు జేసీబీ లతో ఆర్చ్ ను రోడ్ విస్తరణలో భాగంగా కూల్చి వేశారు. కాకపోతే దేవతా విగ్రహాలను కూడా జేసీబీ లతో కూల్చి నందుకు విగ్రహాలు కింద పడి పగిలిపోవడం తో ప్రజలు ఆవేదనకు గురి అవుతున్నారు. దేవతా విగ్రహాలను మాత్రం తాళ్లతో కట్టి కిందకు దించలేదు అంటూ అనంతపురం జిల్లా వాసులు ఆందోళనావ్యక్తం చేస్తున్నారు. గుడి కూల్చివేత పై వైసీపీ మేయర్ మౌనంగా ఉండడం పలు వివాదాలకు దారి తీస్తాయి అంటూ అనంతపురం జిల్లా ప్రజలు మండిపడుతున్నారు. దేవత విగ్రహాలు ఇలా కూల్చడం సరైన నిర్ణయం కాదు దీని పై మేయర్, జిల్లా ఎమ్మెల్యే స్పందించాలి అంటూ పలు సంఘాలు ప్రభుత్వం పై మండిపడుతున్నాయి. వెంటనే ప్రభుత్వ అధికారులు పై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# నంద్యాల జిల్లా స్థాయి చదరంగం పోటీలు

నంద్యాల మా ప్రతినిధి మే 9 విభారె న్యూస్ :- నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో 11, 9 సంవత్సరాలలోపు బాలికల మరియు ఓపెన్ చెస్ పోటీలు మంగళ వారం స్థానిక శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ స్కూల్ లో నిర్వహించడం జరిగింది.పోటీలలో గెలుపొందిన వారు 9 సంవత్సరాలలోపు వారికి కృష్ణా జిల్లాలో, 11 సంవత్సరాలలోపు వారికి శ్రీకాకుళం లో జరిగే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లలో నంద్యాల జిల్లా తరపున పాల్గొంటారని జిల్లా చెస్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ తెలిపారు. ఈ పోటీలను జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, ఆర్బిటర్ సుజాత, శ్రీనాథ్ రెడ్డి,రవి నాయక్ పర్యవేక్షించారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190